Reg. No. M. 3152.

జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును.

సంపుటం 5 సంచిక 23 | నెల్లూరు 7-8-36 శుక్రవారము. | సం॥ చందా 3-0-0

లోకాభిరామాయణం

చిత్రగుప్తుడు.

రాజకీయ పార్టీ భేదమేగాక రంగాగారి కుటుంబానికి, పాములపాటివారి కుటుంబానికి దీర్ఘకాలవైరం, ఉప్పులోనిప్పు, ఆయింటిమీద కాకి యీయింటిమీద వాలదు, ప్రతి యెన్నికల లోను యిరువురికి పోటీతప్పదు, చివర పర్యాయం మొన్న జిల్లాబోర్డు ఎన్నికలలోగూడ హాహా హూహూ పోరాటం సాగినసంగతి ఆంధ్ర హిస్టరీ, మహోల్లిసీలు ఆకట్టు కలరాసి పెట్టుకున్నా వారెరు గండికాదు.

◆ ◆ ◆

భారతీదేవిగారు విద్యావంతురాలగు విదుషి, మహాత్ముని పిలుపుతో పసిబాపురాన్ని కాలదన్ని పరుగెత్తి తెనాలి వీధుల్లో వీరావేశంతో యువతీ మండలంతో సీమగుడ్డల దుకాణాల కావలాచేసి తన సోదరీ బృందంతో కారాగార వాసాన్ని వరించిన త్యాగశీల. అవసర మొచ్చి నప్పుడు పురుషులకంటే తీసిపోని సేవ చేటికి చేస్తున్న దేశ భక్తాగ్రేసరిణి.

◆ ◆ ◆

ఒంగోలు ఉపాధ్యాయుడు యెన్నికానంతరం కాంగ్రెసు అధ్యక్షుడు, సివిక్ బోర్డు నాయకుడు, స్వరాజ్య పత్రికాధిపతైన ప్రకాశం పంతులంతటి మహా నాయకుడు భారతీదేవిగారి నుద్దేశించి అందరి యెదుట జస్టిసుకు ఓటుచేసినారని ఆమెగారిపై నిందాగర్భంగా మాట్లాడడం, ఆమెగారి రాజీనామా అనంతరం పంతులవారి స్టేటుమెంటు లోని నిందారోపణ, సీమగుడ్డల వ్రతాన్ని యింకా భర్తృగా వదలలేని పార్టీ సెక్రెటరీగారగు బుచ్చప్పనాయుడుగారి స్టేటుమెంటులోని ఎత్తి పొడుపులు, నాయకు లనుకొనే వినాయకులు ఆంధ్రదేశంలో ఆమెగారిమీద చేసే దుష్ప్రచారాలు, ఒంగోలు కాంగ్రెసు నాయకులు ఆమెగారు జస్టిసుకు ఓటిచ్చిందని కాళహస్తి కాంగ్రెసు మిత్రుడితో చెప్పగా అమిత్రుడు బహిరంగసభలో ఆమెగారికి అగికేట్టు జేసినవాదాలు యీలాంటి కడుపుమంటల దుష్ప్రచారాలు కాంగ్రెసు నాయకుల పేరుతో సాగుతుంటే ఆమెగారి రాజీనామా యిచ్చిందని ఆక్షేపిస్తావా ఆంధ్రుడా! బుద్ధిలేక.

* * *

దేవిగారికి యిరుపక్షాల దీర్ఘకమ పాములపాటి వారికి ఓటిచ్చిందంటే నల్లదు. ప్రొద్దస్తమానం పాములపాటివారి స్నేహాన్ని గోరి, వారుపెట్టిన అవకతవక ఆంధ్రగవర్నరు సభివందిమటూరి తీర్మానాలన్నిటిని సమర్థించి, సైతులపని పేరుతో చౌదరి, శాను, సభాధ్యక్షు, సభా పాత్రింధవులుగానుండి అన్యోన్యమైత్రిగా మెలిగే కాంగ్రెసుపార్టీ లీడరు సత్యసంధుడు గావడం, నిన్న మొన్న కాంగ్రెసు రంగుబూసి రంగుపోతుందని నీడను ఆరబెట్టిన కొత్త సభ్యులంతా పాశ్చాత్యేంద్ర పరాకతారాలు కావడం, నికాలసైన కాంగ్రెసు రూపిణి భారతీదేవిగారు అపనింద అనుభవించడం దేశం దౌర్భాగ్యంగాక మరేమి టంటావోయి!

* * *

ఇంతకు ఆమె చేసిన తప్పు "స్వరాజ్యకు" మొదట్లో చెల్లించకపోవడమేనా? అదే చేసుంటే యీపాటికి ఆమెకీర్తి ప్రతిష్టలు భూనభోంతరాళాలనిండి పొయ్యేవి!

* * *

ప్రకాశంపంతులు స్టేటుమెంటులోను, బుచ్చప్పనాయుడుగారి ప్రకటనలోను విచారణ జరుప బోతున్నాం అని బెదిరించారే యేదీ ఆవిచారణ? చంద్రమౌళిగారు అరహస్యపు కట్ట విప్పుతారేమో నని భయమేనా విచారణ మాన్పించడానికి కారణం? సిగ్గు! సిగ్గు!!

* * *

ఇంతకు యీఅపవాదాలకు కారణం స్వరాజ్య పత్రిక జమీందార్లకు అభయహస్త మివ్వడం, రంగాగారు జమీందార్లకు వ్యతిరేకులు కావడం; ఇది యీకడుపుమంటాధ్యాయ రహస్యం—ఆనాడు మొదలు పెరిగింది యీదంపతులమీద పంతుల గారికి అవ్యాజవైరం, అది దినదిన ప్రవర్ధమాన మౌతూనేవుంది, ఆక్షేపాంతరమేగా మొన్న రంగాగారిని మరొక్కొ మెట్లో నాకొద్దో అన్న జిల్లాబోర్డుకుర్చీ ఓడించి అపజయాన్ని పనికాకి నాదలో గుడ్డచాటుచేసుకొని నవ్వింది.

* * *

అభిమానముంటే తప్పులుచేసినా సమర్థిస్తాను. దురభిమానముంటే ఒప్పులు చేసినా ఆగడుచేస్తాను. [illegible] దం యేమి కాలమహిమ! ఆంధ్రుడా యికనైనా నోరుమూసుకోయి బడాయిబాలించి.

◆ ◆ ◆

ఈగోల నిడదవోలులోనైనా కొంత సర్దుబాటు వుతుందని ఆంధ్రదేశం యెదురు జూస్తుండింది. గాని పాతపాటేపాడింది. బొబ్బిలి వారిచర్యకు, మన పంతులవారి చర్యకు యేమీ వ్యత్యాసం కన పడదంలేదు. మీ మీద మాకు విశ్వాసంలేదు పొమ్మంటే ఓట్లసంఖ్యను జూచుకోవడం యిదేమిలోకల్ బోర్డులా? అభిప్రాయ భేదమొచ్చిందంటే సలాంచేసి దస్త్రం తప్పగించిపోవాలి. అది దేశభక్తుల మర్యాద. ఇదేం పాపం తన పలుకు పలికేవారినంతా చేర్చించి చేతులెత్తించి జస్టిసుపార్టీ పాఠాలు చదువుకోవడం దేశం దౌర్భాగ్యంగాని మరేమిగాదూ.

◆ ◆ ◆

యిప్పటి నాయకులమీద విశ్వాసంలేదు కాబట్టి కొత్త కాంగ్రెసు కమిటీవచ్చేదాక ఎన్నికల ప్రచారం మానుకొంటేమంచిది. నిన్న కొల్లి సత్యనారాయణగారి సంభాషణ విన్నావుగదా? యింకా తరువుతాగాదరారా? చాలు! చాలు!!

◆ ◆ ◆

ఆంధ్రులలోకమాట—కొత్త యెన్నికలు త్వరలో రాబోవుచున్నవి. వ్యక్తులభేదాల మరచి సంస్థ పరువు కాపాడండి. యిప్పటికే ఆతని కీర్తి ప్రతి [illegible] దినవి. [illegible] కాకినాడలో ఎన్నిక [illegible] కొద్దు.

ప్రపంచ వ్యవహారాలు

స్పెయినులో విప్లవము - గ్రీసులో నియంతృ పరిపాలన స్థాపన - అబిసీనియాలో యుద్ధము.

స్పెయిను.

స్పెయినుదేశంలో విప్లవము యింతవరకును తగ్గు సూచనలు కాన్పించలేదు. బాంబులును, విమానములును యిరువైపులవారిచే వుపయోగించ బడుచున్నవి. ఈ విషయమై బ్రిటను, ఫ్రాంసు, రష్యా, ఇటలీ, దేశములు తటస్థముగనుండునని ప్రకటించినవి. విప్లవకారులకు విమానములు యెక్కడనుండియో సప్లయి కాబడుచున్నవి. ఇరు పార్టీలకును జయాపజయములు యిప్పటికి సమానముగ నున్నవి. కార్మికనాయకుని ప్రభుత్వమువారి యందు యుద్ధ నౌకాక్రమము తగులపెట్టబడినటుల నేటివార్తలు తెలుపుచున్నవి.

విప్లవదారులు తాము మొరాకోనుండి రెండు స్టీమర్లలో 8000 మంది సైనికులను, 200 ఫిరంగులను, మరఫిరంగులను, మోటారులారీలను తెప్పించుకొనినటులను, మరియు సియూటానుండి 8000 మంది సైనికులను యీ వారములోపుగ చేర్చుకొనినటులను, మొత్తము 10,000 సైన్యములతో మలాగాను ముట్టడించెదరనియు తెలియుచున్నది.

గ్రీసు

స్పెయినులో విప్లవము ఒకవంక చెలరేగు చుండ గ్రీసు దేశమున మరొకపోట విప్లవ బయలుదేరినది. దీనికి కారణము యిటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలే. పార్లమెంటు సభయందు వెనిజలస్ పార్టీ వారికిని ప్రతికూలపక్షము వారికిని గల బలాబలములు సరిసమానముగ నున్నందున కమ్యూనిస్టుసభ్యులు 15 మంది ఎటువైపు మొగ్గిన అటు విజయము చేకూరు పరిస్థితులు యేర్పడెను. ఇందుచేత ఎక్కువ అధికారము కమ్యూనిస్టుల హస్తగతమాయెను. ఈ పరిస్థితులు ప్రభుత్వము వారికి ధర్మసౌకర్యతము కలిగించినవి. కమ్యూనిస్టుల వలన వుపద్రవము కలుగునని తలంచబడెను. ప్రభుత్వమువారి పత్రికలయందు సైనికులయందు ద్వేషము పురికొల్పి అరాజకము గావించబడునని వూహించబడెను. ప్రమాదము తప్పించుకొనుటకై పార్లమెంటు రద్దుచేయబడి నియంతృ పరిపాలనము స్థాపించబడినది.

అబిసీనియా

అబిసీనియాలో పోరాటములు తీవ్రాభివృద్ధి చెందుచున్నవి. అబిసీనియా వాయవ్యదిక్కు సేనాధిపతి రాసు ఇమ్రుగారు 60000 సైన్యము చేర్చి, 40 000 సేనతో కలసి, అడిస్ అబాబా నగరముపై దాడి వెడలుచున్నారనియు వాలహోట్లు ఇటలీవారికి కలిగినటుల వార్తలు [illegible]

శ్రీ రామ యోగిగారు

సాయం నారాయణ చరణంగారు.

శ్రీరామ యోగిగారి జన్మదినోత్సవ సందర్భమున కవిగారిచే చదువబడినవి.

క॥ శ్రీరాజిత హృదయ శుభా
కారా విజ్ఞానపూర్ణ కలశ విదూరా;
పారాత్మ్య తత్త్వగుణ సం
చారా శ్రీరామయోగివర మునివరా!

సీ॥ జన్మించినావు వేజయ్యూర్తి పెద్దిరెడ్డి
రెడ్డికులంబున దొడ్డ యింట
గమనించినావు లోకక్రియా వలయమందు
గల దుఃఖ భోగ సంకలిత పథము
విడిపించినావు వ్యాపృతి విశాల రా
జిని నొక్కపెట్టున ఘనవిరక్తి
ధరియించినావు సుస్థిర మౌనదీక్షను
రమణోపదేశ సారం బెరింగి

గీ॥ శాంతి కరుణారసంబు లాస్యంబునందు
లలిత శాంతుల దొలుకాడ పలుకు నిలిపి
పటుతరాసక్తి బ్రహ్మతత్వపదవి గనిన
భాగధేయంబ శ్రీరామయోగిచంద్ర!

గీ॥ ఘనతర రాకపమున విప్పిగొనిన పొందు
దెటుల చల్లని నీడకై కటుకటబడు
నటులె మీ వాగమృతధార కయి పథంబు
గాచియుంటిమి ధిక్కృష్ణశాంగి తండ్రి!

మ॥ అమలంబై కమనీయమై రుచిరమై
యానందమై నిత్యమై
శ్రమలం బాపెడు బ్రహ్మతత్త్వమును
రాజ్యశ్రీని గాంక్షించి శ్రీ
రమణబ్రహ్మ పదారవిందముల నారాధించి
ధ్యానించి మా
నముగా దక్షిణముందగంటివి గదన్నా
రామయోగిప్రభూ

క॥ జేమన్న జీవితము మన
రామన్న సుజీవితంబు రమ్యంబై సు
క్షేమంబై బుధగేయా
ధామంబై వెలసె బ్రహ్మధర్మ ప్రాప్తిన్

సీ॥ పరమహంసులకేల బ్రహ్మవిద్యలటన్న
అగ్రజాతులకున్న లడగిపోవ
మాంసాశనాచార హింసకులో నైన
సాధుజీవులకు సాక్షులు గలుగ
గంజాయిత్రాగడి కపటవేదాంతుల
కల్పిత వాదంబు కూలిపోవ
ధీర వారిధింబడి ప్రాణరక్షణయాత్రలో
వరులకు విజ్ఞానసరణి దెలుప

గీ॥ రెడ్డిపై పుట్టి వేమన్నరీతి నిపుడు
యోగివైతివి మా పుణ్యయోగ గరిమ
రమణ హృత్పద్మవాస ధర్మవిరాగి
రాగ విరహిత శ్రీ రామయోగిచంద్ర!

ఉ॥ పుట్టినచోట నిల్కడను పొంది విరామర
లందకుంటయే
పుట్టినపండుగంచని ప్రబోధమెంసర్చ
మహర్షి చంద్రుడా
గుట్టునెరిగి యెల్లర మహంతి భక్తి
పవిత్రబుద్ధి నీ
పుట్టినరోత్సవంబులను పూనికజేసిన

[illegible] పజ్జ

సీ॥ వి(ప్రబృందంబు మీ విజ్ఞానసరణికి తలవంచి
జయజయధ్వనులు సలుప
శాస్త్రజ్ఞులెల్లరు మీ పత్యానుభవమున
వలికి యోగ్యతకులయి వెలుగుమంద
రెడ్డికులంబు పవిత్రిత నీతివిధాన శార్మ
జేకరుడు నేంచర్య సేయ
సాధుజీవాళి మాబాధల పోగొట్ట బుద్ధమూర్తి
వటంచు మోదమంద

గీ॥ త్యాగమునభోగికై రాజయోగివగుచు
ధీరతంబైన బంధముక్తు(డెంచికెసి వేసి
సార్వభౌమంబై వెలసినావు
ఉరుసుగుణసాంద్ర శ్రీరామయోగిచంద్ర

సీ॥ వేదంబు జదివిన వేదించు పాపముం చను
మాత్రశాస్త్రంబు లణగిపోవ
జనుభారతాంబకు జయమన్న సంకెలల్
దగిలించు గడియలు తరలిపోవ
వనితలు అబలలంచని కాల ద్రొక్కుడి
కటిలంపు సమయంబు క్రుంగిపోవ
గుణములనెంచక కులముగొప్పదలంచి
పూజించు దుష్కాలమును నశించె

గీ॥ పరమధర్మైకనిష్ఠ కృపాపరత్వ
మతుల స్వార్థ పరిత్యాగమతిని నలరు మావ
రుండెవ్వడైనను మాన్యుడనెడు
కాలమరుదెంచె సర్వేశు కరుణకలిగ

గీ॥ మునుపు శంకరు దల శూద్రములకు వ్యాఖ్య
వ్రాసియుచో నపటూ వ్రాసి భావనివృతి
శాక శూద్రులకున్ బ్రహ్మవిద్యపొంద
లేక పైనను యోగ్యతలేదటంచు
బనికె నక్కటు యిప్పుడీ బ్రహ్మమయుని
గాంచి నట్లయిన యేమిబదింరునొక్క

సీ॥ ఆగామియౌ కర్మభోగ సంచయమెల్ల
క్షణమాత్రమున వినాశంబునంద
జన్మజన్మార్జిత సంచితబంధముల్ వెస
పటాపంచలై వీగిపోవ
పటువైన ప్రారబ్ధబలము బాలనిపొంది
యోజ్ఞానుభవరిద్ధమై యడలుమంద
అథయు మాదిగల యమల సద్గుణనిష్ఠ
పూర్ణమై తత్త్వభూతినొసగ

గీ॥ సరవి పదికొండువత్సరాల్ గురువిరక్త
సేమస్సిని మౌనముసదాల్చి సిద్ధపదవి
పొందితివి కేల మౌనంబుబూనియుంటి!
పలుకుసైకొని లోకశుభంబుకూర్పు!
తరలిరావయ్య! మాజన్మ ధన్యమంద

సీ॥ ఒక్కపూటను పట్టెడోగిరంబున కయి
భోరున నేడ్చెడివారి నరసి
పరమతాచార పంథకులై పరతంత్ర
మునకె సంతోషించు జనులగాంచి
ధనమత్తులౌ జమీందార్ల బాధలనంది
పలవించుపేద రైతులనుజూచి
నిఃయలంపటక వివేక మెంతయులేక
తిరిగెడి దుష్కార్యపరులను గని

గీ॥ వాడిపై వారె యాత్మగతమ్ము సెరింగి
పగలగూర్చొనియున్నట్టి మునులదలచి
ప్రబల దుఃఖాగ్ని మనమున రగులుకొనగ
శ్రీమా నటుకంచి వాపోవు ధరకమాత
కైన్యమూర్తిని గనిరైన తెరలకయ్య!
రామయోగీంద్ర సత్కళాధామ చంద్ర!

గీ॥ కాలకడచయ్య మీపద పద్మములకు
భక్తి నా శోకలియ్యటె పరమ దయను
సైకొని మదీయ హృదయంపు కల్మషముల
పాలియ సాశీర్వదింపుమో పుణ్యపురుష

ఉ॥ ఆర్తిరులైనవారి [illegible]

[illegible]

వ్యాశ్రయమిచ్చి

నకిలీ మందును చూచి మోసపోకుడు.
40 సాలుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధని.

అమృతాంజనము



అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును పార్శ్వపు, నొప్పుల బారద్రోలును, పోట్ల పోగొట్టును, బెణుకుల భేదించును, వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనము డిపో,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

కర్షక కార్మికులపట్ల దృష్టి మరలుట.

ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘము వారి తీర్మానములు.

వివిధ ఉపసంఘముల నియామకము.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు తే 31 నిడదవోలునందు సమావేశమయి రానున్న ఎన్నికలలో ప్రచారము పనులు బాగుగ జరుగుటకును కాంగ్రెసు కార్యక్రమములోని కార్మిక, కర్షక, స్త్రీ సంఘముల నేర్పరచి, వానికిని కాంగ్రెసునకును ఎక్కువ సంబంధముండునట్లు చేయుటకొరకు వివిధ వుపసంఘముల నేర్పరచిరి.

కర్షక సంఘముల నేర్పరుచుట కుపసంఘము.

(1) మాకిన నరసన్నగారు, (2) గం. హనుమారెడ్డిగారు, (3) కొమ్మారెడ్డి సత్యనారాయణగారు, (4) మా బాపినీడుగారు, (5) క. వుండేశ్వర శర్మగారు, (6) పిడికిటి రామకోటయ్యగారు, (7) అడ్డవాల అరివాల రాజుగారు, (8) పుల్లెల శ్యామసుందరరావుగారు ఈ సంఘమునకు మరితెశ్వరశర్మగారు అర్గనైజరుగా నియమింపబడిరి.

కార్మిక యుపసంఘము.

కార్మికుల స్థితిగతులను విచారించి వారి నిమిత్తము కాంగ్రెసు ఏ విధాన మవలంబింపవలెనో దెల్పుటకై క్రింది యుపసంఘము ఏర్పాటుచేయబడెను.

(1) వెన్నెలకంటి రాఘవయ్యగారు, (ఆర్గనైజరు,) (2) మండి జగన్నాథంగారు, (3) బసవరాజు శ్రీరంగశాయిగారు, (4) వి. వి. గిరిగారు, (5) తడికెర్ల చలపతిగారు, (6) మొసలికంటి తిరుమలరావుగారు, (7) కడ్లపల్లి గంగరాజుగారు, (8) కలగ సత్యనారాయణగారు, (9) పాలపర్తి శివయ్యగారు, రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు, కార్యదర్శులు అధికారరీత్యా సభ్యులుగ నుందురు.

సామ్రమములందునిల్పు కృషితాత్కుల [illegible]

కార్మిక కర్షకులలోనుండి అత్యధికముగ కాంగ్రెసునందు సభ్యులుగ చేరుటకై (1) కాంగ్రెసు సాధారణ సభ్యత్వ రుసుమును 4 అణాలనుండి 1 ఒక అణాకు తగ్గించవలయుననియు (2) కాంగ్రెసుయొక్క ఆర్థిక విషయముల గురించిన కార్యక్రమము వారికి ఆకర్షణీయమగునట్లు మార్పుచేసి వారియందు అధికముగ ప్రచురము చేయవలయుననియు తీర్మానించబడెను.

రాష్ట్ర కాంగ్రెసు తరపున రాబోవు ఎన్నికలందు ప్రచారముచేయుటకు ప్రచారణశాఖ యొకదానిని ఏర్పరచి అందులకు యీ సభ్యులుగల వుపసంఘము యేర్పరుపబడెను. (1) కళా వెంకటారావు (2) మొసలికంటి తిరుమలరావు (3) కాశీనాథుని నాగేశ్వరరావు (4) భో. పట్టాభిసీతారామయ్య (5) కరణం రామస్వామి చౌదరిగారు (6) పర్వారి రామచార్యులుగారు (7) క్రొవ్విడి లింగరాజు (8) బులుసు సాంబమూర్తిగారలు. సాంబమూర్తిగారు కార్యదర్శిగ నుందురు.

ఆర్థిక వుపసంఘము.

ఈ సభ్యులుగల ఆర్థిక వుపసంఘము యేర్పరుపబడెను. (1) శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు, (2) భోగరాజు పట్టాభిసీతారామయ్య, (3) కల్లూరి చంద్రమౌళి, (4) బెజవాడ గోపాలరెడ్డి, (5) బులుసు సాంబమూర్తి, (6) టి. ప్రకాశం, (7) కొన్నేటి విశ్వనాథంగారలు.

ప్రచార యుపసంఘము

28 సభ్యులుగల ప్రచారక వుపసంఘము నియమింపబడెను. ఇంకను ఇతరులను చేర్చుకొనుటకు వీరికి అధికార మియ్యబడినది. బెజవాడ గోపాలరెడ్డిగారు కార్యదర్శి.

స్త్రీల యుపసంఘము

స్త్రీల సంఘముల నేర్పరచుటకు (1) కతేమ్మ పతి (2) దుర్భాకుల యుక్కమ్మ (3) వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ (4) ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ (5) మనపాక కమలమ్మ (6) యామానటి వెంకటలక్ష్మమ్మ (7) సత్తిరాజు మంగమ్మగారలు వుపసంఘముగ నేర్పరుపబడిరి.

రాష్ట్రీయ నివిత్తపోర్తునందు అయ్యదేవర కాళేశ్వరరావుగారు రాజీనామానిచ్చి సందుకలన వారి [illegible] కొట్టిపాటి బ్రహ్మయ్యగారు నియమింప [illegible]

ఎలెక్షన్ హడావిడి

సంజయుడు.

ఎలెక్షను దినాలు సమీపించేకొద్దీ అభ్యర్థులంతా వసంతాగమనంతో ఫలపుష్ప భరిత శోభిత రావణీయంగా కనబడే వృక్షాలమాదిరి ప్రసన్న భావాలతో దర్శనమిస్తున్నారు.

ముందు జిల్లాబోర్డు ఎన్నికలా, శాసనసభ ఎన్నికలా అనేది తేలడంలేదు. బోర్డు విధుల నే నిజమైతే శాసనసభా ఎన్నికల తదనంతరంగాని జిల్లాబోర్డు ఎన్నికలు రావని స్పష్టంగా చెప్పవచ్చు.

శాసనసభ పాత్రమైన ఓటర్సులిస్టు అక్టోబరులో వెలువడొచ్చు. ఆక్షేపణాదికములు అయిన తర్వాత నిరసట్టి తయారై ప్రకటింపబడిన వెంటనే హరిజన సీటుకుముందు నామినేషనులు తీసుకుంటారు; 4 గురు సభ్యులకు పైన నామినేషనులవస్తే నిమ్నజాతుల ఓటర్లలో ఎలెక్షను పెట్టి నలుగుర్ని మాత్రం సెలెక్షను అభ్యర్థులుగా తేలుస్తారు. తర్వాత జనరల్ ఎలెక్షనులో యీ నలుగురు మాత్రమే హరిజనసీటుకు పోటీ చేయడానికి అర్హులు. ఈ కర్మకాండంతా జనవరి ఆఖరువరకు పూర్తి అయితే బహుశా ఫిబ్రవరిలో శాసనసభా ఎన్నికలు జరుగొచ్చు. జిల్లాకు సామాన్య స్థానాలు నాలుగుడివిజనులకు నాలుగు, హరిజన స్థానమొకటి, మహమ్మదీయ స్థానమొకటి, మొత్తం 6 స్థానాలు.

కాంగ్రెసుపార్టీ, జస్టీసుపార్టీ, పీపిల్సుపార్టీ అనే మూడు పార్టీల అభ్యర్థులు సామాన్య స్థానాలకు పోటీ చేస్తారని తోస్తుంది. పీపిల్సుపార్టీ చైత్రంలోపుట్టి, శ్రావణంలో ఉపాకర్మ జరిగింది కాబట్టి దీనిమాటి ముక్కుఛాంది ఎవరెవరు వస్తారో యింకా ఎస్టిమేటు తయారు కాలేదు. బొబ్బిలిదొర వచ్చిన తర్వాతగాని పార్టీ నిఖరం కాకపోతా తేలదు. ఏపార్టీ పేరుతో నిల్చినా స్థానికంగా ఉండే వ్యక్తులు మన దృష్టిలోవారే కాబట్టి వారివారి బలాబలాలు షుమారు విజానం మేమం లెక్కించి వ్రాయవచ్చు.

నిజంగా దేశంకోసం త్యాగంచేసినవారు, ప్రజలకోసం సేవచేసేవారు యింత తొందరగా అభ్యర్థులుగా నిలిచేయోగం పట్టకపోవడం దేశ దౌర్భాగ్యం. పలుకుబడి ఉన్నవారు, పుష్కలంగా ధనం వున్నవారు మాత్రమే గెలుపొందుతారు గాని అన్యులు గెలుపొందరు. కారణం సామాన్యజనంలో విద్యావాప్తి లేకపోవడమే! ప్రస్తుతం ఎవర్ని యెన్నుకొన్నా వచ్చేఎన్నికలకైన కాంగ్రెసువారు గ్రౌండు ప్రిపేరు చేయడం మంచిది. కాని ఎవరు పూనుకునేది? యిప్పటి కాలధర్మాన్నిబట్టి రేపే ఘటాలు ఎక్కడెక్కడ ఉన్నారో సింహావలోకనం చేయడం మంచిది. ఓటర్ల నికరజాబితాలు తయారైనవెనుక లెక్కలబట్టి జాబితాలు కడగాలగాని యిప్పుడు కచరా పద్ధతిగనే లెక్కకడాస్తాం.

దక్షిణాన్నుండి ప్రారంభిస్తాం. గూడూరు డివిజను:— ఇది వెంకటగిరి జమీందారుకు పెట్టని కోట. వెంకటగిరి పోలూరు రెండు డివిజనులు వారి గుప్పెట్లోవున్నవి. ఇక గూడూరు రాపూరు తాలూకాలు ధనవ్యామోహంతో తిరగవా అని జమీందారు పార్టీవారి గుసగుసలు. జమీందారుల్లో పోటుకొనే వ్యక్తి ఆ డివిజనులో లేక పోవడం వల్లనే వారు విజృంభిస్తున్నారు.

వెల్లటి వెంకటసుబ్బారెడ్డిగారు శాశ్వతంమీద ధర్మాలుపెట్టి నిలబడితే గుర్తుంది. గూడూరు తాలూకాలో గూడూరుకు తూర్పు వెల్లటి వీర్రాఘవరెడ్డి దువ్వూరు నారాయణరెడ్డి గారలు ఎవరైనాసరేంటే రాజాసాహెబు పీకలు పాంపు. వీర్రాఘవరెడ్డిగారా వెంకటసుబ్బారెడ్డి గారికి అత్మీయులు; నారాయణరెడ్డిగారా బావమరుదులు; ఇక కలవకపోవడము లేది వృథ్యం. నారాయణరెడ్డిగారు బేస్తారు కాబట్టి వారికి శతృహాలేం మిత్రవర్గం తరిగెత్తరు. కల్లటూరు వెంకయ్యనాయుడు గూడ రాజాసాహెబులవారికి క్వేషే యీమాటు. ఇక గూడూరులో బోర్డు సెక్రటరి వేనమాచుగారి ఓటుమాత్రం రాజాసాహెబులవారికి దక్కుతుంది. ఇక గూడూరు పడమర చెన్నూరుఓట్లు నిశ్చయంగా రాజాసాహెబులవారి దభేనాలో పడతవి. చెన్నూరు కోడ్డుకూడ రాత్రిపగలు తయారైపోతున్నది వెంకటగిరి రైతుల్లో క్వేషంమాదిరి. ఇక తక్కిన పరగణాలెడ్డిగారిమీద వర్షం కురిపించేది!

రాపూరు తాలూకా:— రాజాఅంటే క్వేషంయొంగ హెచ్చుగాఉందో రెడ్డి అంటే అభిమానం అంత హెచ్చుగానే ఉంది. అబ్బాయినాయుడుగారి కులబంధువుతేగాక రావు కీయ బంధువైన బొల్లారి అబ్బాయిగూడ రెడ్డిగారికి వ్యతిరేకం చేయడనే నమ్మకం. కాబట్టి రాపూరు తాలూకా అమాంతం రెడ్డిగార్నే వరిస్తుంది. ఇక వెంకటగిరి, పోలూరు, నాయుడుపేట, మల్లాంతాలూకాలు సకల భాధలకులోనై, నిరంతరం డిక్రీల వారంట్ల పలుకుబడిక్రింద రాజాసాహెబులవారికి అమోఘ పలుకుబడి బాహ్యంగా కలిగుండేది నిజం. అయితే యీమాటు రంగుపెట్టెల పద్ధతి ప్రవేశపడుచున్నది గనుక ఎన్ని నిర్బంధాలు పెట్టినా, అబద్ధగాండ్లని పేరుతెచ్చుకొంటారే గాని ఓట్లేమో రాజాసాహెబులవారి రంగుపెట్టెలో పడవని ఆశీరవాణి ఘోషిస్తున్నది. దీనికితోడు సెకండు ప్రిన్సుగారు రైతుల్లో క్వేషాలన్నీ ప్రజ్వరిస్తూ ఎలెక్షనుకు దారితీస్తున్నారు. ఏవిధంగా లెక్కచేసినా మూడింట ఒకపాలు జమీందారు అపహరిస్తే హెచ్చు. నిజమైన అభిప్రాయం బైటపడాలంటే యీమాటు చూడాలె. అసలు వెంకటసుబ్బారెడ్డిగారు నిలిచేట్టుంటే కుమారరాజా సాహెబులవారు కందుకూరు డివిజనుకు పోతాదని అంతర్యులంటున్నారు. అందుకనే అప్పుడప్పుడు దువ్వుతుంటారు రెడ్డిగారిని. అది అంత ఘటంకాదు. ఎంత దువ్వినా అంతే; ఎంత ద్వేషించినా అంతే; ఇంతకంటే పెరగదు, ఉన్నంతకంటే తగ్గదు. వ్యగ్రోత్సాహం లేదు. తీవ్రనిరుత్సాహం రాదు. అతనితత్వం మహాత్మునితో మాట్లాడితే పెరగదు, మహారాజాతో మాట్లాడితే తరగదు. ఇదీ కథ. ఇంతకు రెడ్డినిలస్తాడా అనేకే ప్రశ్న! నిలిస్తే తప్పక గెలుస్తాడనేది విధి వ్రాసినవాత.

రెడ్డిగారు నిలిస్తే రైతుల కెంతవరకు ఉపకరిస్తాడంటే కేవలం రైతుపక్షపాతి. జమీందారీల ఊడలెరకదంలో కలవడేమో గాని తక్కిన ప్రోగ్రాంలో అగ్రగామిగా ఉంటాడు. అయితే చైతన్యంలేని విగ్రహం; చెడుపదార్థం; ఎవరు వాడుకున్నా చెడుపుచేయడు. ఈమాటు ఆగ్రాంజా మీదకు యీ తెరవు! సంతోషంతో ధరిస్తుంది. కర్నాట పంచతి సరాంశ

బహిరంగ లేఖలు

పీపిల్సు పార్టీ కాదు—పిఠాపురం పార్టీ?

శిస్తుల తగ్గిస్తాడా? హెచ్చిస్తాడుగాని.

పిఠాపురం ప్రభువా!

ఇంతవరకు తమ దాన ధర్మాల పట్టీలు పత్రికల కెక్కాయిగాని, దౌష్ట్యాల పట్టీలు యెక్కలేదుగా! అలాటు తీర్పుకోవడానికేనా యీ యత్నం!

గత తూర్పు గోదావరి జిల్లాబోర్డు ఎన్నికల్లో జమీందారు ప్రెసిడెంటును గెల్పించడానికి తమ బొక్కసాన్నుండి ఎలెక్షను ఖర్చులక్రింద ఎంత తగలేశారండీ! దానిలో జమీను రైతుల అదిరించి బెదిరించి ఓట్లు తీసుకొన్నది యేచిఖాతాలో జమ గట్టమంటారు! తమ పార్టీకి వ్యతిరేకుడుగా నిల్చిన నీరైతు ఆనాడు సంకోచింపి పోతుంటే దేహావర్ధన జరిగిందని పత్రికల్లో తాము చదివారే! ఆ దౌష్ట్యం యేరి లెఖ్ఖలలో కతాయించమంటారు!

అనాథ శరణాలయం క్రింద, హరిజనహాస్టలు క్రింద, సూర్యారాయాంధ్ర నిఘంటువు క్రింద బ్రహ్మ సమాజంక్రింద తమరు పెట్టినసద్వినియోగపు వ్యయం మా చెవికెక్కిందిగాని, కునకరాజాల క్రింద, వాటిని కలకత్తా మద్రాసుకు తిప్పడంలో రైలుచార్జీల క్రింద, కుక్కలుకాళ్ళ క్రింద ఏటా ఎంతెంత ధారబోస్తున్నారో కొంచెం లెక్క చెప్తారా!

మొన్న తమదివానుగారి వస్తిభూరిత్ ఉత్సవదుబారాను శిస్తులబాధనుండి తేరుకోలేని రైతుల వద్ద ఎంతచందా వసూలుచేశారో తెలవిస్తారా!

మూర్త్యయ్య మొదలియారుగారు తమపార్టీ ఆదర్శాల్లో రైతు "శిస్తుల తగ్గింపమని కోర్తాం" అన్నారే మొన్న అంతరార్పణలోని, తమ కథ ఆయనరాయకపోతే! ప్రజల మోసపుచ్చే మాటలా!

ప్రపంచమంతా ఆర్థిక మాంద్యములోమునిగి రైతుకు దిక్కుతెలియక విలపిస్తుంటే తిరావమయమనుకొన్న బ్రిటీషు ప్రభుత్వపు హృదయంకూడ కరిగి నీరై కాస్తో కూస్తో రైతుకు శిస్తు రిమీషను నిస్తుంటే ఆదినాల్లో రు 1 కి 0-2-0 హెచ్చించమని కరిన్ పాషాణ, కర్కశహృదయంతో నీ ఎస్టేటు భూతం రైతుల్నంతా కోర్టుకులాగి గోడు గుడిపించి 0-1-6 వంతున రాజమండ్రి దివాన్యా కోర్టులో రాజీనామాలు పడేస్తే పాపం! వివేకియైన ఆ సివిలుద్యోగి గెలిచి కన్నీటితో జడ్జిమెంటు వ్రాశాడే అలాంటి నిష్కరుణాహృదయులైన నాయకుల్లే సంపాదించుకొన్న పీపిల్సు పార్టీ రైతులకు శిస్తు తగ్గిస్తుందా! సిగ్గు!! సిగ్గు!!!

ఏతోలు కప్పుకొన్నా తమది జమీందారీ పార్టీయే! డెమాక్రాటిక్ పార్టీనాయకుడు జమీందారే! జస్టీసుపార్టీ నాయకుడు జమీందారే!! పీపిల్సుపార్టీ నాయకులు తాము జమీందారులే! ఎందుకయ్యా యీ దొంగ పార్టీలు. సిగ్గులేకం పెనీలవారు ప్రజలను భ్రమింపచేయడానికి అప్పుడప్పుడు పేర్లమార్చి ప్రకటన చేస్తుంటారు. అలా వుంది మీ పార్టీ పేర్లు. యీ మోసాలకు లోంలోపడం మహాపాపం! మాదారిమాది, మీదారి మీది.

—జమీన్ రైతు.

స్టౌ బీడి



ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనించుడు



రతిమాత్రలు.

స్త్రీ పురుషులకు ఆనందములో తనివితీర్పులకివియే?

ఇందు రస విషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలలో గొప్ప యోగీశ్వరులద్ద గ్రహించి మునులకవసరమగు లేని వారికి శేషన శక్తి కలిగిన మనుట సంతానప్రాప్తి లేని స్త్రీ పురుషులకు బెట్టుకున ప్రయత్నించి తీసుకొన్నరాజము విల్లడి చేయుటకు రావము కలిగించి సంతోషించక వాడితే, లేని విచారించిన లాభమున్నదా! దంపతుల తప్పవాలో దబ్బు వాడుట చేయుట ఆరగంటలో వీర్యము రాయికలిగిన రమించుటకు ఉల్లాసము కలిగించుటలో ప్రశంసపొందినవి. చూచెదరు కొద్దివాడియుండు.

దాక్టరు

80 మాత్రలు రూ. 2—0—0.

[illegible]ారి.

[illegible] 80 మాత్రలు — 2—0—0.

ఉత్తర విశాఖపట్టణ జిల్లా వార్తలు

అక్కుపల్లి బైపల్లి గ్రామాదులలో కాంగ్రెసు ప్రచారము.

ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి గారగు, శ్రీయుత గౌతులచ్చన్న గారు, అక్కుపల్లి బైపల్లి గ్రామములలో ప్రచారముచేసి కాంగ్రెసు సభ్యులను చేర్పించి, అక్కుపల్లి ఫిర్కా కాంగ్రెసు సంఘమును స్థాపించిరి. సంఘమునకు శ్రీయుత బొంపిల్లి రాజయ్యగారు అధ్యక్షులుగను, శ్రీయుతులు పెంపా సత్యనారాయణ పుల్కిల్లి జోగులు గార్లు కార్యదర్శులుగను, జిల్లా కాంగ్రెసు సంఘమునకు శ్రీ సత్యనారాయణ ప్రతినిధిగను, ఎన్నుకొనబడిరి.

అక్కుపల్లి బైపల్లి గ్రామాదులలో నీటి కరువు.

శ్రీయుత గౌతులచ్చన్న గారు, పై గ్రామాల పరిస్థితులనుగూర్చి యిట్లు వ్రాయుచున్నారు. షుమారు 6 వేల జనాభాగల, అక్కుపల్లి బైపల్లి అను యీ గ్రామాలలో, ఒక్క సాగరశాలగాని అను [illegible], ఉపయుక్తములగు నీటి వసతులుగాని, జిల్లా బోర్డు వారిచే యింతవరకు నిర్మింపబడక పోవుట విచారకరము. యీ రెండు గ్రామాల కిది [illegible] బోర్డువారిచే నిర్మింపబడియున్న రెండు బావులు, గత 4-5 సం॥ల నుండి [illegible] నిరుపయోగములగుటచే, ప్రజలు షుమారు ఒక మైలు దూరమందున్న గడ్డనుండి నీరుతెచ్చుకొనుచు, యిబ్బందిపడుచున్నారు. చుట్టుప్రక్కల [illegible] పైనవున్న పొలాలు గండులుపడి, నాటులు గడ్డలుపారి, పొరలి, పొలాలన్నియు, సాగరాలవలె కనబడుచున్న యీ అతివృష్టి రోజులలో, యీ గ్రామాలందు కూడ పానీయమని కష్టాలుపడినప్పటికి, పై రెండు బావుల మట్టాలు మాత్రం బట్టబయలుగానే యుంటు నాశ్చర్యకరముగానున్నది. తే 11-7-36 దీని, ఉభయ గ్రామస్థులు, వారి యిబ్బందుల వివరించుచు, విచారణ చేయవలసినదని, జిల్లాబోర్డు అధ్యక్షులకును, పంచాయితీ బోర్డు [illegible], జిల్లా పంచాయితీ ఆఫీసరువారికి మహజరు పంపియున్నారు. నేటివరకు ఏ విధమైన దర్యాప్తు, అధికారులు జరిగించలేదు. అందుచే తే 30-7-36 దీని 'అక్కుపల్లి బైపల్లి ఫిర్కా' 'శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర సేవాసమితి' వారి సభ్యులు, సమావేశమై పై పరిస్థితులను [illegible] తెలియజేయుటకును, సదరు సంఘ కార్యదర్శిగారగు శ్రీ తిరువగిరి సీతయ్యస్వామి వారి [illegible] చేయవలసినదని తీర్మానించిరి.

కోయంబుత్తూరులో వ్యవసాయ [illegible] ప్రదర్శనంలో చాలా కొత్త పరిశోధన ఫలితముల ప్రదర్శించిరి. [illegible] మామిడి [illegible] ప్రదర్శించనున్నారు.

[illegible] ప్రయత్నిస్తున్నది.

కోస్తాను వార్తలు.

(ఒక విలేకరి.)

పంచాయితీకోర్టు ఎన్నికలు.

జూలై తే 31 ది పంచాయితీకోర్టు ఎన్నికలు జరిగాయి. ధనికవర్గం ఒకవంక, పేదవర్గం వకవంక. ధనిక వర్గానికి పడుగుపాటి రెడ్డి కాటం రెడ్డి నాయకులు. పేదవర్గానికి విశ్వనాధుడు నాయకుడు. ఓటర్లు వేలకు వేలు మూగారు. పాతవారినే ఎన్నుకోవాలని పెద్దవారికోరిక. పేదవారి ప్రతినిధుల పెట్టాలని సామాన్యజనులకోరిక. సన్నపరెడ్డి, మేనరాజు, పెళ్లేటి యిదంతా వకవారు. సన్నపరెడ్డిగారు నిష్పాక్షిక రథం యెక్కారు. ఇక పోరాటమంతా పేదలకే. వరలక్ష్మి ప్రజానికి వాయిదా వేసి తహసీలుదారు గారు వచ్చారు. పేదలబలం నిమిష నిమిషానికి హెచ్చయింది. జస్టిసువారి పాపం మాదిరి. ఓర్పులేక పోయినారు కొద్దు. పేదవార్లపేర్లు ప్రపోజు చేసినప్పుడంతా టెక్నికల్ ఆక్షేపణలే. ధనికులకు టైంటస్తుంది, పేదలకు టైం దొరకదు. ధనికులు పాతపేర్లు పన్నెండుయిచ్చారు, పేదవారు నాల్గుపేర్లిచ్చేవరకే టైం అయిందన్నారు అధికారి. ధనికులు నాల్గుపేర్లు విత్‌డ్రా చేసుకొన్నారు. ఎలెక్షను తేలకే కథనడిచిపోయింది. ధనికుల మెంబర్లు 8 మంది, పేద ప్రతినిధులు 4గురు. [illegible] లోకం ధనికులకంతే [illegible] జరగదా? యీ అక్రమాన్ని తెలుపుతూ పిటీషను పెట్టారు. ఏమౌతుందో!

సత్రం దావా.

మాపూర్లో సత్రమువుంది. ధర్మకర్త పాదెర్ల శ్రీరాములు రెడ్డిగారిమీద ధర్మం జరగడంలేదని విశ్వనాధం సుబ్బరామయ్య వగైరాలు జిల్లా కోర్టులో 1933 లో దావా వేశారు. ఈ నెల తే 12 ది విచారణకు వచ్చింది. దావా వివరాలు ముందు.

యుద్ధప్రతికూల దినము - నెల్లూరు.

ఆగష్టు తే 1 దిన తిప్పరాజువారి సత్రములో నెల్లూరు మండల యువజనసంఘము కూలీ సంఘ కిసాన్ సంఘము, కాంగ్రెసు సోషలిస్టు పార్టీల ఆధ్వర్యమున కామ్రేడ్ వి. శంకరయ్య (యువజన సంఘ కార్యదర్శి) అధ్యక్షతన సభ జరుపబడెను. శ్రీ మండి జగన్నాథం మాట్లాడుచు యుద్ధము వచ్చుటకు కారణము యిపుడున్న పెట్టుబడిదారీ విధానమనియు, యుద్ధములు పోవలయునన్న, సోషలిస్టు విధానము కావలయుననియు, [illegible] యుద్ధములను యెదుర్కొనవలయున్న [illegible] సంఘములు పనిచేయవలెననియు, రాబోవు ప్రపంచయుద్ధమును యెట్లు యెదుర్కొనవలెనని ఒక గంటసేపుపైగా మాట్లాడిరి. [illegible] టి. నారాయణరావు, కె. రామిరెడ్డి గార్లు [illegible] విధానమునుగూర్చియు స్పెయిను అల్లరుల గూర్చియు మాట్లాడిరి. పిదప అధ్యక్షులు [illegible] ఇట్లు చెప్పిరి. ఇపుడున్న పరిస్థితులలో ఒక రష్యా ప్రభుత్వము తప్ప [illegible] రాజులు [illegible] యుద్ధములు [illegible] వీర్పరచవలెననియు [illegible] గాని [illegible] చెప్పుచు సభను విరమించిరి.

చక్రవర్తిగారి అపాయం తప్పుట.

8 వ ఎడ్వర్డు చక్రవర్తిగారు గత 16 తేది హైడ్ పార్కునుండి వచ్చుచుండగా మాక్ మోహాన్ అను [illegible] చక్రవర్తిగారిపై పిస్తోలు విసరెను. ప్రమాదము తప్పినది. మద్దయు వాగ్మూలములో తాను అపాయము కలుగజేయు నుద్దేశ్యములో పిస్తోలు విసరలేదనియు, ఇదివరకు తనపై మానసష్టపు కేసులో 1 సం॥ శిక్ష వేసిరనియు అపీలులో తీసివేసిరనియు, అపీలు తీర్మానములోపల 3½ మాసము శిక్ష అనుభవించినందుకు నష్ట పరిహారము కోరుచు జార్జి రాజుగారికి, యడ్వర్డు రాజుగారికి, విదేశాంగమంత్రి సైమను గారికి యెన్ని వినతిపత్రములు పంపుకొన్నను ఏమీ జరుగనందున మొదట ఆత్మహత్యయే చేసుకోతలచు కొంటిననియు, తరువాత అభిప్రాయము మార్చుకొని రాజుగారి దృష్టిమాత్రము మరల్పుటకు పిస్తోలు వారిముందర పడవేసితి ననియు చెప్పెను. వారిదృష్టి మరల్పుటకు పిస్తోలు విసరవలయునా అని అటర్నిజనరల్ ప్రశ్నింపగా:—

"తప్పొప్పుల విషయమై యిప్పుడు మాట్లాడుట సులభము. కాని ఆ సమయమున నేను స్థిరబుద్ధిలేక ఆవేశమునకు లోనైయుంటిని. ఇదితప్పు, యిదియొప్పు అని నిర్ధారణచేయగల శక్తి విచక్షణ నాకు లేకుండెను. ఇప్పుడు శాంతముగ ఆలోచించినచో నేను చేసినపని తప్పనియే నాకు తోచినది" అని చెప్పెనట. విచారణ సమయమున యెన్నియో పర్యాయములు నిందితుడు కన్నీరు కార్చెనట.

మేజస్ట్రేటు కేసు విచారించి సెషన్సు కోర్టుకు పంప తీర్పు చెప్పబడెను.

పామూరు ఎస్టేటువారి దుర్మార్గము.

బొట్లగూడూరు చెర్వు నేలం.

పూర్వము పామూరు ఎస్టేటులో నుండి వెంకటగిరివారికి రాబడిన కనిగిరి తాలూకా బొట్లగూడూరు గ్రామ చెర్వు 100 యకరములు మాగాణి భూములకు నీరు సప్లయి చేయగలిగినదై యుండి షుమారు 4 సంవత్సరముల క్రిందట తెగిపోయినది. పానుగల్ రాజాగారికి వెంకటగిరివారికి జరిగియుండు కాంట్రాక్టు అగ్రిమెంటు ప్రకారం చెర్వుతోట్టు భూమిని పానుగల్ వారు యేలం వేసుకోవలసి యున్నది. పానుగల్ పామూరు మేనేజరు చిమటపంతులు సదరు చెర్వుతొట్టు 180 యకరములు పబ్లికు యేలంవేయుట మాని దరఖాస్తులుపెట్టమని య 1 కి రు 100-0-0 లు ఎస్టేటువారికిన్ని, పూజారికి య 1 కి రు 10-0-0 లు చిల్లర దేవతలకు య 1 కి రు 5-0-0 లు కుల్లు య 1 కి రు 115/ ప్రకారం నిర్ధారణ చేసుకొని దరఖాస్తులు పుచ్చుకొను చున్నారు. పబ్లికు యేలం జరిగిన స్వలాభం లేదని పైమాదిరి ఏర్పాటుచేశారు పంతులవారు. యీ చెర్వు యేలంవేయ బడినయెడల కట్టక్రిందపల్లె గ్రామానికి చాలా యిబ్బందులు కలుగునని, పారుదల నశించునని, పశువులు వగైరాలు నిలుచుటకు వసతిలేదని దరఖాస్తులకు యివ్వకూడదని, గ్రామస్తులు మనవి చేసుకున్నందుకు మేనేజరుగారు చెవిని బెట్టలేదు. రైతులు తీవ్రాందోళనము చేయుచున్నారు. త్వరలో యీ విషయమును విచారించుటకు బొట్లగూడూరు గ్రామంలో జమీన్ రైతు కమిటీవారు సమావేశము కానున్నారు.

డాక్టర్ కె. రామయ్యశాస్త్రిగారి

బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధి నివారిణి:

త్వరపడుడు!! బిడ్డల రక్షింపుడు!!!

బిడ్డల పాలిటి వరప్రసాదిని

అడ్వర్‌టైజుమెంటు కాదు గుణమే ప్రధానము.

ఈకాలమున చాలమంది బిడ్డలు లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులచే పీడితులై, [illegible] ఈ లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధి [illegible] నివారించును. [illegible] గ్రహించగలరు.

కె. రామయ్యశాస్త్రి అండ్ సన్స్,

తోపింగరాజువారి వీధి,

నెల్లూరు.

తిరువూరు తాలూకాలో యినాముల తకరారు

తిరువూరు తాలూకా జమీందారీ గ్రామములలో సర్వీసు యినాంలను గురించి ఒకవైపు జమీందార్లు యినాంలు మావనిన్నీ మరొకవైపున గవర్నమెంటువారు యినాంలు మావనిన్నీ వివాదాలు వచ్చి తుదకు గవర్నమెంటును రైతును ప్రతివాది క్రింద చేర్చి జమీందార్లు దావాలు తెచ్చిన సందర్భములో సివిల్ కోర్టువారు యీనెత్తు హక్కులు జమీందార్లవేనని తీర్పు యివ్వబడినందున ఫలసహం సహా భూములను జమీందార్లు స్వాధీనపర్చుకొని యున్నారు. అందుపైని వదిహేను అరాల వంతు బీద రైతులు యేమియు చేయలేక పొలములను వదిలి పెట్టి న్యాయ్యం అడలేక పూరకున్నారు. ఏ కొద్దిమందో జిల్లా కోర్టులో అపీలు చేయగా రైతుకు జిరాయతీ హక్కు మాత్రం నిలిపి శిస్తును జమీందార్లకే చెల్లించవలసినదిగా తీర్పు యిచ్చియున్నారు. అందుపైని గవర్నమెంటువారు జమీందార్లను రైతులను ప్రతివాదులుగా కలపి సెకండు అపీలు చేయగా హైకోర్టువారు ద్వంద్వంగా గవర్నమెంటుకు శిస్తుయివ్వక తప్పదని తీర్పు యిచ్చినారు. ఆ తీర్పు ఎవరుశిస్తు గవర్నమెంటుకు చెల్లించవలసినది నిర్ణయించబడలేదు. యిది యిట్లుండగా సబ్ కోర్టు తీర్పు ప్రకారం రైతుపైన సబ్ కలెక్టరుగారి వద్ద దావాల్ను తేగా జమీందారుగారికే శిస్తులు యివ్వవలసినదిగా తీర్పులు యిచ్చినారు. దానిపై జిల్లా కోర్టులో అపీలు చేయగా జమీందార్లకే శిస్తు యివ్వమని తీర్పు యిచ్చినారు. గవర్నమెంటువారు మా పేర్ల లెఖలలో వున్నవని రైతులవద్దనుండి శిస్తు వసూలు చేయుచున్నారు. జిల్లాకోర్టు తీర్పు ప్రకారం జమీందార్లు శిస్తు వసూలు చేయుచున్నారు. పై కారణాలవలన రైతులు ఒకే భూమికి యిటు జమీందారుగారికి అటు గవర్నమెంటువారికి శిస్తులు కట్టలేక చాలా యిబ్బందులు పొందుచున్నారు.

యీ యినాంలు పూర్వము రెండు మూడు వందల సంవత్సరముల క్రిందట యివ్వబడినవిగాని దరఖాస్తులా యివ్వబడినవి కావు. పూర్వము యెప్పుడు యెవరికు యివ్వబడినవో గవర్నమెంటువారుగాని జమీందార్లుగాని రుజువుపరచి యుండలేదు. యీ సందర్భములో బాధపడు యినాందార్ల వృత్తి ఛేదన మైయిడుముల పాలైనారు.

—ఒక

ప్రచారక విద్యాలయము కొవ్వూరు

తే 19-8-1936 దీని కొవ్వూరులో గ్రామ పునర్నిర్మాణ విధానము కార్మిక కర్షక సమస్యలు రానున్న రాజ్యాంగ చట్టము, ఈ విషయము లలో బోధనచేయబడుటకు తరగతుల ప్రారంభము. దేశసేవకులైన ప్రచారకులు విరివిగా కావలసి యున్నారు.

ఈ విద్యాలయము తిరిగి 19వ ఆగష్టు మొదలు 20 రోజుల వరకు కొవ్వూరు (పశ్చిమ గోదావరి జిల్లాలో) నడుపబడును. ఇందు ప్రస్తుత స్థితిగతుల ప్రచారకుల కవసరమైన సమస్యలను గూర్చిన విజ్ఞానమునకే ప్రాధాన్యముగా ఈ తరగతులు పెట్టబడినవి. అనగా గ్రామ పునర్నిర్మాణము (ప్రపంచ దేశములలోని విధానాలసహా) కార్మిక కర్షకులు వారి సమస్యలు సంఘనిర్మాణం-రాబోవు భారతరాజ్యాంగ విధానము యున్నికల కార్యక్రమము ప్రధాన విషయములు గానుండును. ఇవిగాక నవీన రాజ్యాంగ సిద్ధాంతములు-పద్ధతులు ఆంధ్రుల చరిత్ర-నవీన భారత శాస్త్రశోధనల వివిధ దేశముల పద్ధతులను గూర్చి గూడ తెలుపబడును.

స్థానికోపాధ్యాయులును, శ్రీయుతులు డాక్టరు పట్టాభిసీతారామయ్య, కాశేశ్వరరావు, ప్రొఫెసర్ రంగా, దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగార్లు మున్నగువారు గూడ విచ్చేసి అప్పుడప్పుడు బోధనొసగెదరు.

గమనిక.

ఈ తరగతులలో చేరదలచువారు కనీసము ఆంధ్ర, కృష్ణా పత్రికల చదివి అర్థముచేసికొను జ్ఞానముగలవారుగను దేశసేవాభిలాషులుగ నుండవలెను. ఈ తరగతులు ప్రారంభించినది మొదలు తుదివరకు శిక్షణపొందుటకు సంసిద్ధులైయుండవలెను. ఈసంఘ పక్షమున బసయు కొన్ని ఉచితముగా గ్రంథములు కొన్నియు ఇవ్వబడును. శిక్షణ ఉచితము. విద్యార్థులు భోజనపుఖర్చు తామే భరింపవలెను. భోజనము సదుపాయము గను మామూలుకంటె తక్కువగా నుండునట్లు యేర్పాట్లుచేయబడినవి. కాని దేశసేవకులగు బీదవారి అర్హతనుబట్టి ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయబడును. ప్రతి విద్యార్థియు 4 తక్కువ కాని నోటుపుస్తకములు, వీలైన లాంతరు పడక సామానులు తెచ్చుకొనవలెను. ఈ దీక్షాకాలమంతయు సంస్థవారి నియమములను మన్నింపవలయు. ప్రేక్షకులుగా విచ్చేయువారు ముందుగా సంస్థవారి అనుమతిని పొందవలెను. ఇందుచేరదలచుకొనినవారు 14-8-36 తేదీలోగా తెలియపరచి తే 18-8-36 దినాటికి రావలెను.

కొవ్వూరు ఆరోగ్యకరమును ప్రశాంతమును అయిన ప్రదేశము. అఖండ గోదావరితీరముల ప్రాచీన సంఘ నిర్మాతలలో ప్రసిద్ధిగాంచిన గౌతమ ఋషి తపోభూమిగ వాడబడుచున్నది. రాజమహేంద్రవరమునకు పదిమైళ్ళు.

ఆంధ్రులకు విజ్ఞప్తి.

తమ తమ జిల్లాలనుండి దేశాభిమానులైన వారలను ప్రోత్సహించి పంపవలెను, ప్రయాణపుఖర్చులు, భోజనపుఖర్చు నిర్వహింపజాలని విద్యార్థులకు అచ్చటి శ్రీమంతులు స్థానిక సంస్థలు సహాయము చేయకోరెదము. రాజకీయములందు గ్రంథముల రచించినవారు తమ గ్రంథ ప్రతులను ఈ సంస్థకు ఉచితముగా పంపి ఆదరింపరు...




నమ్మకమైన నగల వర్తకులు

గుండాల వెంకటసుబ్బారెడ్డి గారు.

చిన్నబజారు, నెల్లూరు.



బంగారు వెండినగలు స్వచ్ఛముగను-శీఘ్రముగ మన్నికగ చేసి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును.

విలువగల కెంపులతో రవ్వలు.. తయారుచేసి యివ్వబడును.



మదనామృతము.

సమస్త శుక్రదోషములు, బలహీనము, నిస్సత్తువల మాన్పి బలము, వీర్యము ఉత్సాహము, సంభోగశక్తిని వృద్ధిచేయును. 2 డబ్బీలు చాలును. డబ్బీ రు. 1-4-0

మకరధ్వజము.

అనుపాన భేదములచే సమస్తరోగముల నిర్మూలనము చేయును.

తులము 1-కి రు 8-8-0. కేటలాగు ఉచితము

ప్రజామిత్ర ఆయుర్వేద ఫార్మసి, చందలూరు.

దుద్దుకూరుపోస్టు, గుంటూరుజిల్లా.

ఆరు పటములు **శ్రీఅరవింద జీవితము** వెల ౧-౦-౦

వీరి జీవిత మింతవరకే భాషయందు నింత వివరంగా లేదు.

ఇందు వీరి జీవితము, ఉపదేశము, ఆశ్రమ విశేషములేగాక, లోగడ ధర్మపత్నికి వీరు వ్రాసిన అద్భుతలేఖలు, 'స్వాతంత్ర్య నిర్వచనము,' 'ప్రాచ్యులు-పాశ్చాత్యులు,' 'ఆధ్యాత్మికశక్తి,' 'జాతీయత,' అను వ్యాసములు

జెయిలులో వీరనుభవించిన కృష్ణభగవానుని సందర్శనాదేశములు, దేశీయులకు వ్రాసిన బహిరంగలేఖ, మున్నగునవి ఎన్నియోకలవు.

వెల ౧-౦-౦ **శ్రీఅరవింద దర్శనము** అపూర్వగ్రంథము

Life Divine అను తమ గ్రంథమున శ్రీ అరవిందులే రచించిన సారసంగ్రహమునకు బ్రహ్మశ్రీ వేలూరి చంద్రశేఖరంగారొనర్చిన ఆంధ్రీకరణము.

'మాయ' యని ప్రపంచమును సన్యసించకుండ, నేటి యుష్ట కష్టములకు క్షోభలకులోనై మృత్యువుచే పీడ్వబడకుండ ఈశరీరముతో ఈలోకమందే భాగవతజీవనము, దివ్యజీవనము అమృతత్వము ననుభవించగల పరమ రహస్యమార్గము ఇందుగలదు.

స్వారాజ్య సామ్రాజ్య సిద్ధిగారు వారి యింగ్లీషు గ్రంథములను తప్పక చదువవలెను.

దొరుకుచోటు:— ఆంధ్ర గ్రంథమాల, తంబుచెట్టివీధి, మద్రాసు.

బెజవాడ గవర్నరుపేటలో సత్యనారాయణపురము గోష్ఠి ప్రతికా కార్యాలయమున

అగ్రహారం కే. వి. కృష్ణయ్య

సుబ్బరామయ్య ఎం. ఏ. గారి వద్ద

విశాఖపట్నం జిల్లా రైతుసభ

బండారు సత్యనారాయణస్వామిగారికి జవాబు.

(ఒక రైతు.)

(1) ఆర్యా! యీనెల 26 తేది "ప్రజామిత్ర"లోని బండారు సత్యనారాయణగారిస్వామి పేరున ప్రచురింపబడిన వాంశములు కేవలము శుద్ధ అబద్ధములు. ఈయన అసలు నామధేయము సూర్యనారాయణగారు. పత్రికలో పొరపాటున యీయనగారి నామధేయము తప్పుపడినదో లేక ఆయనచే "ప్రజామిత్ర"లో ప్రచురింపబడినది యెట్టి అసత్యములతో నిండియున్నదో అట్లే ఆయన నామధేయముకూడ ఉద్దేశపూర్వకముగనే ఆయన మార్చుకొని ప్రచురించుకొనిరో తెలుసుకొనవలసియున్నది. ఈయన యిదివరలో బొబ్బిలి సంస్థానం కవిటి తాలూకాలో సంస్థానంవారి సముద్రాయిగా పని చేయుచుండెడివారు. కారణాంతరములచే ప్రస్తుతము బొబ్బిలిలోయున్న సంస్థానం ఆఫీసుకు గుమస్తాగా రు. 16 లు వేతనముపై బదిలీ చేయబడిరి. ఈ వార్త ప్రచురణకు పంపుటలో చాలా కుంభకోణం జరిగినట్లు వదంతులిదివరకే ప్రబలియున్నవి. హిందు, ఆంధ్రపత్రిక, ప్రజామిత్ర, స్వతంత్ర పత్రికలకు యీవార్త ప్రచురణ నిమిత్తమై పంపబడినదట. కాని యెందుచేతనో హిందు ఆంధ్రపత్రికలు యీవార్తలు ప్రచురించలేదు. ప్రచురించిన వృత్తాంతము అందరకు తెలిసినదే. పండితులీవార్త లిఖించిన పిమ్మట బొబ్బిలి సంస్థానం దివానుగారైన బాసఫ్ రెడ్డిగారి అనుమతిని అగాధ ప్రేరితయైన ఒక గుమస్తా పేరున యీ తెరమరుగు నాటకము ఆడించుచున్నట్లు తెలియుచున్నది.

(2) శ్రీకాకుళం నుండి హిందూ పత్రిక తాత్కాలిక విలేఖరి నావాం సభకు హాజరుకానట్లు కూడా వ్రాసినారు. సూర్యనారాయణ స్వామిగారు హాజరైనారా? లేక ఆఫీసులోకూర్చుని యెవరో వ్రాయుమంటే వ్రాసినారా? బొబ్బిలి సంస్థానంవారు శ్రీ రంగాగారు ప్రచారం నిమిత్తం వస్తాయున్నారని తెలిసి, ప్రతి జమీందారుడు సంస్థానం రైతులను రంగాగారి సభలకు హాజరుకాకుండా చేయవలసినదిగా, ఆజ్ఞా పత్రములను పంపించియుండిరి. జమీందారులు యెంత నివారించినను రైతులు లక్ష్యపెట్టక తండోపతండములుగా హాజరైనను యజమానులకు ఆగ్రహము వచ్చునని జమీందార్ల యజమానులకు వ్రాయురిపోర్టులలో "మన రైతులు యెవరు సభలకు రాలేదు." అని వ్రాయుట, అది నిజమని యజమానులు నమ్ముట పరిపాటైనది. ఈ వార్త కూడ అట్టి రిపోర్టులనుబట్టి వ్రాయునదే కాని యీ వ్రాసిన వారుకాని, అయనను ప్రోత్సహించి వ్రాయించిన వారుకాని యీ సభలకు హాజరుకాలేదని నేను నొక్కిగాచెప్పగలను. అందుచేత సత్యనారాయణగారు అని ప్రచురించుచున్న గుమాస్తా సూర్యనారాయణ స్వామిగారు హిందూపత్రిక విలేఖరి లేన యీసారి ప్రపంచమునుండి వ్రాసినదనట సత్యమునకు దూరము. ఆయన యజమానుల ప్రోత్సాహముచే యెట్టి కల్పితములు సృష్టించెదని విశదము కాకపోదు. నావాం సభకు నేను హాజరుకాలేదు. అందుకు సరియైన జవాబు హాజరైన నాయకులు సూర్యనారాయణగారికి యిచ్చెదరని [illegible] నావాం ఆ ప్రాంతము [illegible] ను రైతులకుగల అధరా[illegible] భిమానములు మనకు తెలియనివి గావు. ఈయన వ్రాసినంత మాత్రమున వారిగౌరవమునకు కొరత కలుగఁజేయదు. ఆయన వ్రాసినట్లు రైతులు విశేషశక్తి కలవారనుట నిర్వివాదాంశము. ఏలనన, క్రిందటి సంవత్సరం ఒకనాటి రాత్రి 12 గంటలకు నేనున్ను శ్రీ రంగాగారున్ను నావాంగ్రామం వెళ్లేసరికి అన్నటి రయితు నాయకులు గొర్లి కృష్ణమూర్తి, పురిజాల అప్పారావు, సింహాద్రి సూర్యనారాయణగార్లు గ్రామంలో లేకపోయినప్పటికి ఆ యర్ధరాత్రివేళ ముసలమ్మలువచ్చి శ్రీ రంగాగారికి పండ్లు పాలు సమర్పించి "నాయనా, బాగున్నావా" అని ఆలీద రైతుల తల్లులు భార్యలు ఆ అర్ధరాత్రియందు ఆ రైతు నాయకుని యందు చూపిన ప్రేమ భావము యిప్పటికిని మరపురాకున్నది. ఇంకొక వాంశము. సంస్థానంవారి ఆదరణం గ్రామం యావన్మంది రైతులకున్ను సంస్థానంవారికిన్ని కొన్ని సంవత్సరములనుండి జరుగుతూయున్న సంఘర్షణ రైతుపత్రికా పాఠకులకు విశదము. వారి హక్కులు రక్షించుకొనుటకు రైతులు శిక్షలుకూడా పొందియుండిరి. ఇదివరలో బొబ్బిలి దివానుగారైన బి. సుబ్బారెడ్డిగారు శ్రీ రాజాగారితో రైతుల దుస్థితి తెలియజేసి రూపాయ 1 కి రెండణాలు రెమిషన్ ఇప్పించియుండిరి. ప్రస్తుత దివానుగారు ఆ రెమిషన్ యిచ్చుటకు నిరాకరించిరి. ఆదరణం రైతులు యిప్పటికిని సంస్థానముతో దావాలు పడుచునే యున్నారు. ఒక్క ఆదరణం రైతులే 400 కు పైగా యున్నారు. రంగాగారన్న వారందరకు దైవమే. రంగాగారు కవిటి తాలూకాలో ప్రవేశించి ప్రచారం సల్పినది లగాయితూ రైతులు నిద్రనుండి మేల్కొనిరి. ఇందుకు నిదర్శనము గత ఎసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థియైన గిరిగారికే తమ ఓట్లనిచ్చి నెగ్గించిరి. నావాంలో సభకు 200 మందికంటె హెచ్చుజనం హాజరుకాలేదనుట యెంత కల్పితమో చదువరులే గ్రహింతురుగాక. సంస్థానం తాలూకా రైతులు వేళ్లపై లెక్కపెట్టినంతమంది తమాషాకే వెళ్లియుండిరని వ్రాయుట సాహసము. తమాషాకే వెళ్లినామని బొబ్బిలి సంస్థానం ఆఫీసులో కూర్చునియున్న సూర్యనారాయణస్వామి గారితో రయితులువచ్చి చెప్పియుండిరా?

(3) తెర్లాం గ్రామములో జరిగిన సభను గురించి విస్తరించి సూర్యనారాయణ స్వామిగారు వ్రాయకపోవుట శోచనీయము. శ్రీ రంగాగారు, రామానాయుడు, శ్యామ సుందరరావు, సుబ్బారావుగార్లను తెర్లాం రైతుజనం బ్యాండు మేళముతో వాయిద్యములతో పురవీధులగుండా యూరేగించి, పూలదండలు వేసి ఆ వేళ మంది రైతులతో సభ దిగ్విజయముగా జరిగినట్లు యిదివరకే పత్రికలలో ప్రచురింపబడియున్నది. తెర్లాంలో క్రిందటి సంవత్సరం రంగాగారి సభను భగ్నపరచ జమీందారుగారు సభ జరుగుచుండగా దప్పులు వాయించుచు అడ్డుపుల్లలను రైతులు బ్రద్దలుకొట్టడం యెల్లరకు తెలిసిన విషయమే.

(4) బలిజిపేట [illegible] ముగా కూర్చున్నప్పటికి చాలమంది రైతులు సభకు హాజరై సభ దిగ్విజయముగా జరిగించిరి. నాయకులను గ్రామ వీధులగుండా వాయిద్యములతో యూరేగించి గొప్పగౌరవం జరిగించిరి.

(5) పెదబొండపల్లిలో, జమీందారు గారైన ముప్పాళ జగ్గారావుగారు సభ భగ్నపరచుటకు భగీరథ ప్రయత్నములు సల్పినను, రైతులు వారి చిలిపి చేష్టలను లెఖచేయక దిగ్విజయముగా సభ జరిగించిన సంగతి సూర్యనారాయణగారు యెత్తుకొని వ్రాయకపోవుట ఆశ్చర్యకరము.

(6) ఈ ప్రసంగములు, యీ సమావేశములు యీ బూటకరింపులు కట్టి బూటకములు, పనికిమాలినవి అని రైతు లెరుగుదురు. అవి వ్రాయుట కేవలము ప్రపంచానుభవము అనగా యింకిత జ్ఞానములేనిమాటలని రైతులనుకొనక మానరు. ఇంతయేకాక "యీ ప్రచారకులు తరచుగ చందాలు వసూలుచేయుచున్నారు, తమపార్టీకి రానున్న యెన్నికలలో స్థానము లభింపచేసికొనుటకు వచ్చుచున్నారు" అని వ్రాయుటలో మొదటి వాంశము కల్పితము. యేలనన ఒకసభలో కూడా చందాలు వసూలుచేయలేదు, అడుగలేదు. రెండవ వాంశము యదార్థము. అది జరిగితీరును. సూర్యనారాయణస్వామిగారు గాని, వానిని ప్రోత్సహించి తెరమరుగున నాటకమాడించుచున్నవారుగాని, యెట్టి కపటనాటకములు లాడినను, కాంగ్రెసు మున్ముందుటికి జయించితీరును. జస్టిసు పక్షమందు రైతులలో లేరని అసంతృప్తి యిదివరకే ప్రబలియుండుట యెల్లరకు తెలియును. ఎసెంబ్లీ ఎన్నికలలో కవిటి తాలూకా గుత్తావల్లి గ్రామంలో జస్టిసు అభ్యర్థికి వోట్లనిమిత్తమై వెళ్లిన యీ బండారి సూర్యనారాయణగారి స్వంత అనుభవములు ఒకసారి స్మరించుకున్న ఆయనకుకూడా రాబోయే యెసంబ్లీ యెన్నికలలో యే పక్షము నెగ్గగలదో తెలియకపోదు. యదార్థమునకు సూర్యనారాయణ స్వామిగారికి కూడా బ్రాహ్మ దగుటచే జస్టిసుపక్షమందు అనాయత యున్నప్పటికి యీవ్యాసం ఆయనపేరున ప్రచురింపక తప్పినది కాదని మాత్రము రైతులోకము నవ్వుచున్నది.

నెల్లూరు దుమునసబుకోర్టులో

O. S. 104 of 1936.

నందవరం గోవిందు పురుషోత్తమనాయుడు:—వాది.

ఎదిరి.

4. నందవరం మాలియాద్రి వగైరా— ప్రతివాదు.

4. నందవరం మాలియాద్రి సా కిజా మాలపేట నెల్లూరు, అనువానికి యిందువల్ల తెలుపడమేమనగా:—

యీ నెంబరువ వాది నీ వగైరాలమీద యీ నెంబరున పత్రాలకుగాను దావా చేసియున్నాడు. సదరు దావా తే 24—8—36 దికి నోటీసుకు వాయిదా వేశియున్నారు. గనుక సదరు తారీఖు పగలు 10 గంటలకు కోర్టువారి యెదుట నీవు స్వయముగాగాని లేక వకీలు ద్వారాగాని హాజరై నీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిపక్షమున పరోక్షమునందు విచారించి తీర్మానించబడునని నీకు యిందువల్ల తెలుపడమైనది.

నెల్లూరు.] ఎం. ఖాదర్ మొహిదీన్

దివి తాలూకా రైతు సంఘము వారి హెచ్చరిక.

గ్రామ రైతు సంఘములకు:—

మనతాలూకాలో రైతు అభివృద్ధికై ప్రతి గ్రామంలో రైతుసంఘము నేర్పాటుచేయుటకు ప్రయత్నము జరిగి సభ్యత పుస్తకములు అందజేసి చాల కాలమైనప్పటికి కొన్ని గ్రామములనుండి మాత్రమే సభ్యుల జాబితాలు, రుసుములుచేరి మిగతా గ్రామములనుండి వివరములు చేరలేదు. ముఖ్యముగ రైతు ఉద్యమాభిమానులున్న గ్రామములోనే సంఘ నిర్మాణమునకు అశ్రద్ధ యేర్పడుచున్నది. కొన్ని గ్రామములవారు సభ్యుల జాబితాలు పంపుచూ, రుసుము పంపుటలేదు. గాన ప్రతిగామ రైతుసంఘమును సరాసరి తాలూకా సంఘమునకే చందాదారుల జాబితా రుసుము, అధ్యక్ష కార్యదర్శుల చిరునామాలు అనుబంధ రుసుము 0-8-0 దరఖాస్తుతో వెంటనేపంపి నిబంధనల పుస్తకము పొందవలెను. అన్ని గ్రామ రైతు సంఘములును ఆగష్టు 10 వ తేదిలోపుగా సదరు వివరములన్నియు చేర్చవలెను. అటుల పంపనివారికి 18 తేది సమావేశంలో పొందు నవకాశం లేదు.

స్థాయిసంఘ సమావేశం.

ముందు సంవత్సరమునకు పాలకవర్గము నెన్నుకొనవలె గాన తే 15-8-36 ది 8 గంటలకు ఘంటశాల గ్రామంలో శ్రీ జలధీశ్వర ఆలయమున తాలూకా స్థాయిసంఘము సమావేశమగును. తే 14 ది లోపుననే ప్రతి గ్రామ రైతు సంఘము సమావేశమై తమలోనుండి తాలూకా సంఘమునకు ఒక ప్రతినిధిని ఎన్నుకొని 15 వ తేది సమావేశమునకు పంపవలెను. ఎన్నిక జరిగినవెంటనే ప్రతినిధి పేరు కార్యాలయమునకు తెలియపరచవలెను. అటుల పంపనిచో సమావేశంలో పాల్గొను నవకాశముండదు. గాన రైతుసంఘ కార్యదర్శులెల్లరు శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరడమైనది.

—గొర్రెపాటి వెంకటసుబ్బయ్య,
కార్యదర్శి.

శ్రీ శ్రీ జ్వాలాముఖీ నూతన దేవాలయ నిర్మాణము.

గుంటూరు డిస్ట్రిక్టు వంగవోలు తాలూకా మదనూరు గ్రామంలోయుండె శ్రీ జ్వాలాముఖీ దేవస్థానము పూర్వమందు మా గ్రామ వాస్తవ్యులగు పోలూరి గోపాలయ్యగారిచే నిర్మింపబడి యిపుడు శిథిలావస్థలో యున్నందున వారి మనుమడు పోలూరి యల్లమరాజుగారిచే నూతనముగా దేవస్థానము ప్రాకార మంటపములతో నిర్మింపబడుచున్నది గనుక సత్పురుషులెల్లరు తగు విరాళములు యల్లమరాజుకు పంపి తగు సహాయము చేయ ప్రార్థితులు.

యిట్లు భవదీయులు
చిపురపల్ల సోమశాస్త్రి
కాశీవఝ్ఝల రెడ్డి వెంకటసుబ్బారావు
(పంచాయతీబోర్డు ప్రెసిడెంటు,
మదనూరు.
వయా ఒంగోలు.

జమీన్ రైతు
శుక్రవారము.
7-8-36.

గుంటూరుజిల్లా రీసెటిల్ మెంటు

గుంటూరుజిల్లా రీసెటిల్ మెంటు ఆఫీసరు నివేదికపై ప్రభుత్వమువారి వుత్తర్వులు యీ వారమున ప్రకటింపబడినవి. జిల్లాఅంతటను ఒకేవిధముగ శిస్తు హెచ్చింపబడక కొన్ని తాలూకాలలో 100 కి 18¾ వంతులును, కొన్ని తాలూకాలలో 12½ వంతులును మరికొన్ని తాలూకాలలో 11¼ వంతులును హెచ్చింపబడెను. కాని యీ అధనపు రేట్లు యిప్పుడు అమలులోనికి రావు.

శాసనసభ వారిచే ఎన్నుకొనబడిన సభ్యులు, సెటిల్ మెంటు శాఖ రెవిన్యూ బోర్డుమెంబరు, గుంటూరుజిల్లా కలెక్టరు మద్రాసు ప్రభుత్వపు రెవిన్యూ మెంబరులు, గల ఒక ఉపసంఘము రీసెటిల్ మెంటు రిపోర్టును విచారించి నివేదికను సమర్పించవలయుననియు ఇది తయారగు వరకును ప్రభుత్వమువారు [illegible] ఆఫీసరుగారి సూచనలను ఆమోదించకూడదనియు శాసనసభవారు గత 1935 ఆగష్టు 5వ తేదీన ఒకతీర్మానమును గావించియుండిరి. రీసెటిల్ మెంటును ఆక్షేపించుచు ప్రభుత్వమువారికి 226 విజ్ఞాపనలు పంపుకొనబడెను. వీటినన్నిటిని ప్రభుత్వము వారు విచారించి పన్నులను హెచ్చించుటకు సకారణములు కలవని తలంచిరి. రీసెటిల్ మెంటు కాలములో జిల్లాయందలి ఆర్థిక పరిస్థితులు మంచి స్థితియందున్నవనియు, రాకపోకల సౌకర్యములు ఎక్కువగ కల్పింపబడి వున్నవనియు, రైతుల ఋణబాధ హెచ్చెనను వాదము సత్యదూరమనియు, శిస్తులు యేలాటి కష్టములు లేక రైతులు చెల్లించుచున్నారనియు, కొన్ని గ్రామములలో [illegible]బడిన ఋణములను గురించి విచా[illegible] హెచ్చుభాగము కొత్త[illegible] కొనుటకు చేయబడినవేయ[illegible]నియు, పన్నులరేట్లు సరసముగ[illegible]నియు వ్యవసాయము[illegible]రముగ [illegible]దనియు, రైతుల [illegible]ము వృద్ధిపొందినదనియు, [illegible] వృద్ధికి పన్నుల [illegible] ప్రతిబంధక[illegible] యు[illegible] నియు [illegible] అభి[illegible] వా[illegible]పబడి[illegible]

1935 సం॥ ఏప్రేలులోనుండి 36 సం॥ మార్చి ఆఖరువరకు రాజధాని యంతట ప్రభుత్వమువారికి వచ్చిన స్టాంపులరాబడి గత సంవత్సరముకంటె 9½ లక్షలు తగ్గెననియు, ఆ తగ్గుదలకు కారణముగ గుంటూరు జిల్లా యందలి పరిస్థితులను గురించి యిటుల తెలుపబడినది. "గుంటూరుజిల్లాలో కోర్టుఫీజువలన 96 వేలు తగ్గినది. యీ తగ్గుదలకు కారణము ఆర్థిక దుస్థితియే యని గుంటూరు జిల్లా కలెక్టరుగారు సంజాయిషీ యిచ్చియున్నారు". ఆర్థిక దుస్థితి చేత ప్రజల ఆదాయము పడిపోయినది. దావాలుచేయు శక్తి సన్నగిలినది. దావాచేసినను ఋణస్థునివలన డబ్బు రాబట్టుకొనుటకు అవకాశము శూన్యమైనది. అందుచేత ప్రజలు కోర్టుల కెక్కుటలేదు. బాకీలు తీర్చుటకు భూములనే కట్టుచున్నారు. కాని అందులకు పూర్వపుధరలు లేనందువలన, క్రయవిక్రయములమీద రాబడియు తగ్గినది. 1935 సం॥లో ధాన్యంధర కొద్దిగా పెరిగిన పిమ్మటకూడా ప్రజల ఆర్థికస్థితి చాల దుర్భరముగా నుండగా సెటిల్ మెంటు ఆఫీసరు గుంటూరుజిల్లా ఆర్థికముగ బాగుపడినది గనుక 100 కి రు 18-12-0 వంతున శిస్తును పెంచవలెనని చేసిన శిఫార్సు ఎంత నిస్సారమైనదో తెలియగలదు. ఆర్థిక దుస్థితినిగురించి విచారించిన ప్రత్యేకోద్యోగి రైతుకు యకరు 1 కి సాలుకు రు 11-12-0 వంతున ఆదాయము వచ్చుచున్నదని అంచనా వేసియుండెను. సెటిల్ మెంటు వుద్యోగస్థుడు యిట్టిప్రబల తమమగు సాక్ష్యమును గమనించకపోవుటయు, ప్రభుత్వమువారు యీ రిపోర్టును ఆమోదించి శిస్తులను హెచ్చించుటకు సకారణములు కలవని తీర్మానించుటవలన రైతుస్థితి మరింతదుర్భరము చేయబడుచున్నది. ప్రజాభిప్రాయమును ప్రభుత్వమువా[illegible]గించుకే [illegible] ఆమోదించుటలేదని ప్రస్ఫుట[illegible]. యీ రీసెటిల్ మెంటు విచా[illegible]న్నును హెచ్చుచేయవలెనను [illegible]తోనే గావించబడుచున్నవేగాని [illegible] రీసెటిల్ మెంటు ఆఫీసరువారి నివేదిక, అందుపై ప్రభుత్వమువారి వుత్తర్వును, స్టాంపులరాబడితగ్గుదల విషయమున గుంటూరుజిల్లా కలెక్టరువారి అభిప్రాయమును ఒకదానికొకటి సంబంధము లేకుండుటయే. ప్రభుత్వమువారు పునరాలోచించుకొని యీ హెచ్చురేట్లను తొలగించెదరు గాకయని కోరుచున్నాము.

కోవూరు పంచాయతీకోర్టు ఎన్నికలు

గతనెల 31 తేదిన జరిగిన కోవూరు గ్రామ పంచాయతీకోర్టు ఎన్నికలలో ముందు ధనికులు చేరియున్న పార్టీవారి 12 మంది పేర్లు ప్రపోజు చేయబడిన తరువాత, రెండవ పార్టీవారి 4 పేర్లు మాత్రం పూర్తియైనతోడనే కాలాతీతమైనదని నామినేషన్లు తహసీలుదారుగారు నిలిపి వేసెననియు, తరువాత మొదటిపార్టీలోనుండి నలుగురు విత్ డ్రా చేసుకొనిరనియు, ఎలక్షను లేకనే 12 మంది ఏర్పడిరనియు స్థలాంతరమున ప్రకటింపబడియున్న వార్తలు తెలుపుచున్నవి. ఈ పరిస్థితులను గమనించినచో తహశీలుదారుగారు ఒక పార్టీవైపు పక్షపాతము వహించియుండెనా యని సంశయము కల్గుటకు అవకాశము కలదు. అభ్యర్థులకు తెలియని విషయములను తెలియచెప్పి నామినేషనులు సక్రమముగ జరుగునటుల చూచి ఎన్నికలు జరుపవలసిన ధర్మము తహశీలుదారుని యందున్నది. ఆక్షేపణలు ఎక్కువగ చేయబడియుండు కారణమున రెండవ పార్టీవారి నామినేషనులు పూర్తియగుటకు కొంతకాలము పట్టియుండవచ్చును. ఆలస్యము చేయు వుద్దేశ్యముతోనే ఈ ఆక్షేపణలు మొదటి పార్టీవారిచే గావించబడి వుండవచ్చును. అందులకు రెండవపార్టీవారు బాధ్యులుకారు. నామినేషన్లు త్వరితగతిని పూర్తిచేసి తరువాత ఎన్నిక విషయము ఎత్తుకొనవలసి యుండవలసినది. తహశీలుదారుగారు అట్లు చేయక [illegible] అయిపోయినదని నామి[illegible]నేయుడం. సరియైన పద్ధతి [illegible]

ఓట్లకు ముందు వాగ్దానము చేయవద్దు.

"ముందు నాలుక జార వలదన్నా !
అభ్యర్థు లెవరో పొందుగా యోచించి చెప్పన్నా!"

జిల్లాబోర్డు ఎన్నికలు, శాసనసభా ఎన్నికలు వస్తున్నవి. అన్నిసీట్లకు కాంగ్రెసువారు ప్రతినిధులను నిలుప బోతున్నారు. ముందుగా ఓటర్లెవరికిని వాగ్దానములు చేయకూడదని కోరుచున్నాము.

యావద్భారత రైతు దినము.

సెప్టంబరు 1 తేది యావద్భారత రైతుదినంగా తీర్మానించారు. ప్రతిపల్లెలోను ముందు ప్రకటింపబోవు కార్యక్రమం సాగించాలె.

వెంకటగిరి రైతులకు రు 360 జుల్మానా.

మాధవయ్యపాళెం ఆకు కేసులో ముద్దయిలు 12 మందికి మనిషి 1 కి రు 30 ల వంతున వెంకటగిరి సబ్ మాజిస్ట్రేటుగారు 1 తేది జరీమానా వడ్డించిరి. అప్పీలు చేయబోవుచున్నారు.

వివిధ వార్తలు

ఇంగ్లండు దేశంలో దచ్చి[illegible]కాల ఒకసంవత్సరం త్రవ్వడానికి 80 లక్షల పౌనులు ఖర్చుపెడతారట.

* * *

బోర్డులలో కాంగ్రెసు సభ్యులు ఏలాగుండు[illegible] కోవాలెననే దానికి ఆంధ్ర కాంగ్రెసువారు ఒక నిబంధన తయారుచేశారుగాని బోర్డులలో కాంగ్రెసువారి [illegible] యింకా నిర్ణయించలేదు.

* *

అగష్టు ఆఖరున బొంబా[illegible] కాంగ్రెసు సంఘమువా[illegible] స్యను తెలుస్తారట.

♦ ♦

గుంటూరు మునిసిపల్ సభ్యురా[illegible] లక్ష్మీబాయమ్మగారు మూడుమీటింగులకు రా[illegible]కానందున సభ్యత్వం పోయినదని [illegible] యివ్వగా సివిల్ కోర్టులో దావావేసి ఆమెగారు గెల్చిరి.

♦ ♦ ♦

కరాచీవద్ద కైరుపూరు సంస్థానమునందు టోపీలు తయారు చేయువారివద్ద అధికారులు ధరావత్తు పుచ్చుకొన్నారట. గాంధీటోపీలు తయారు చేసినచో వారి ధరావత్తు కోల్పోయెదరట.

♦ ♦ ♦

కృష్ణాజిల్లా రైతుసంఘమువారు గవర్నరుగారు బెజవాడ వచ్చినపుడు రైతులు రాయభారం వెళ్లి నివేదిక సమర్పించుటకు తీర్మానించిరి.

♦ ♦ ♦

శ్రీయుత ఉన్నవ లక్ష్మీనారాయణ గారిచే రచియింపబడిన "మాలపల్లి" అను పుస్తకము మరల ప్రభుత్వమువారిచే [illegible] 29 వ తారీఖు [illegible] 127 ప్రతులను తీసుకొనిపోయిరి.

♦ ♦ ♦

[illegible] జిల్లా బోర్డువారు తాలూకా [illegible] పయిరెండు [illegible] నని వుత్తర్వులు [illegible]

[illegible] వార్తలు.

[illegible] సెకండుప్రిన్సు గారి 6 [illegible] తేదులకు [illegible]

నెల్లూరు ముచ్చట్లు

(విమర్శకుడు)

కనిగిరి మాలకొండారెడ్డిగారికి రెండుమూడువారు టీపార్టీ చేసారు పీడ్ొల్కా మాచకంగా. రెడ్డిగారు పబ్లిక్ ప్రాసిక్యూటరు పీఠం నెక్కనున్నారు కదిమ్మ, బుధవార శుభముహూర్తాన. చిరకాల శేషాద్రి అయ్యంగారి కోర్కె ఫలించినదన్న మాట. అసలు రెడ్డిగారికి యీ మాటు ఏం కోర్కె చెప్పారో మా అయ్యంగారు చూడాలి.

* * *

ఎలెక్షన్ ఆఫీసరు గజపతి నాయుడుగారు 7 తేది పంచమి ఘడియల్లో అత్మకూరు తహసీలు దారు పదవిని తీసుకోబోతున్నారు. వీరి ప్రతిభ పత్రికలకుగూడ పోయారిస్తున్నది. స్వతంత్రవారి ఆశీర్వాదాలు ఫలించవని ఎవరన్నారు? ఉర్లపాలెంలో ఎలెక్షన్ ఆఫీసరువారు చేర్చిన వృత్తిపన్ను ఓటర్లను లోకల్‌బోర్డు యిన్‌స్పెక్టరు వారు లాగేశారంటే, నాయుడుగారి న్యాయదృష్టిని తెలుసుకోవాలి. "అల్పుడు మేలనిపించరా కొడుకా" అన్నట్లు వీరిస్థానే రాబోయ్యేవారు కొన్ని మేలనిపించే వారుగనే యుంటారని ఆశేరవాడే వాకొంటుంది. ఎలావుస్తారో!

* * *

"తాటిజెక్తే బొంగ నాపాలు" అన్నట్టు యీ వ్యాలీ సాహెబుగారి మునిసిపల్ సీటును ఖాజా మియ్యా సాహెబుగారు అనాక్షేపంగా పట్టారు. జిల్లాబోర్డులో ఖాన్‌బహాదరు సీటు [illegible]యింది బుచ్చి సర్కిలులో. ఖాజామియ్యా [illegible] ఖాన్ సాహెబు నామి[illegible] [illegible]త్తుల రాశి ప్రకారం [illegible] గారు వదులుకొన్నారు. [illegible] సాహెబుగారు అవపోస [illegible]త్తాలురాని ఉద్యోగానికి.

* * *

ఈమాటు దక్షిణఖండం జిల్లాబోర్డు ప్రెసిడెంటుగిరీ రాజా సాహెబులవారి ద్వితీయ పుత్రులు ప్రయత్నిస్తారట. చైత్రయాత్రార్థియు ఖుల్లై ప్రథమప్రస్థానం చవితి (6-8-36) శుభ ముహూర్తాన మహారాజ కుమార్ గారు లేతలు పైట్లో వల్లాం దయచేస్తారని ఖాయలు పీధులు చిమ్మకుతున్నారు. వల్లాం చెరువు, కూపిలి కాల్వ, కొత్త ప్రభువుగారి మూర్తి వాగ్దానాల క్రింద నమ్మి తీరవలసింకని వొపుగారులు ధంకా బజాయించ బోతున్నారట. ఎన్ని కొత్తమంత్రాలు జరిపినా పర్యవసానం పాత మెస్తరేనని ఘాటాలు తిన్న వారంతా వల్లాం దేవాలయంలో చేరి నవ్వుకోదానికి పందిళ్లు గూడ వేయుస్తున్నారట. పలుకే అంబా పలుకు ... ...

* * *

జిల్లాబోర్డు కంట్రాక్టుల పెండరుదిలీస్టరు యీ [illegible] విశ్వనాథరావుగారు వాగ్విస్తే గతనెల 9 వ [illegible] [illegible] ప్రెసిడెంటుగారిదగ్గర చెన్నపురి ఆడ్ కాలేజ [illegible] [illegible]న్నారట. ఇంకాకవిశ్వం ప్రాయ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రెసిడెంటు దొర [illegible]! 880 [illegible] [illegible] చేత గాని ప్రభువును, 1780 [illegible] పరిపాలనవిస్మ [illegible] [illegible] ఎవరది? జిల్లాధికారులారా! దేశం కొండి దెంపకాయలు!!

* * *

ఉళ్లపాలెం పంచాయతీ [illegible] ఓటర్ల [illegible] [illegible] [illegible]ర్ల మింటు [illegible] [illegible]వారు కిన

పత్రికలరిపోర్టరులమీదకు యుద్ధానికొచ్చారట నాయుడుగారి ప్రేమకోసం కాబోలు!

* * *

"గుజ్జం పదకొండింటిగూడగానే గుంటాగూడ తొర్సిందన్నట్టు" నాయుడుపేట యూనియన్ ప్రెసిడెంటుమీద అక్షన్ తీసుకోమన్నారట నే! యింకా యేమేమి విశాలిస్తవో మాడ్దాం.

* * *

జిల్లా బోర్డు మీటింగు బహుశా యీ నెల తే 24 ది జరుగవచ్చునంటున్నారు. ఆనాటికైనా పొందరు రికెస్టరు కట్టుముట్టుకు చేరుకుంటా!

* * *

మైన్‌రాయిగారి ఉద్దేశానుసారం కాబోలు మా జిల్లా కలెక్టరు గారు పల్లెటూర్ల మకాం చేస్తున్నారు. శుభప్రదమే! రైతులు తమకుండే యిబ్బందులు జరిగే కొందు కలా చెప్పుకోండి. ఈ మధ్య పేరూరు స్కూలు తనిఖీచేస్తే రెండు మాట్లడచ్చినా అటెండెన్సు రిజిస్టరు మార్కు చేయుటేదట ఉపాధ్యాయుడు. జస్టిసు పాలనలో అన్ని వారుకలు అయుగంటి నాయిగా! పల్లెల్లో స్కూల్లు చదువొంటిచెప్పి యేకుస్తున్నయా! రామ! రామ!!

* * *

నెల్లూరు జిల్లాబోర్డు ఓటర్ల జాబితా.

7-8-36	ఓటర్ల జాబితా ప్రచురపరచబడును.
27-8-36	తేదీ లోపల ఆక్షేపణలు తెలుపుకోవలెను,
31-8-36	ఆక్షేపణలు ప్రకటింతురు.
9-9-36	మొదలు ఆక్షేపణలు తీర్మానింతురు.
30-9-36	సిఖర ఓటర్ల జాబితా ప్రచురింతురు.

వకీలు ముంగమూరు చెంచుపాపయ్య మీద పెట్టిన ద్రవ్యాశహరణ కేసు డిప్టీ మేజిస్ట్రేటు చార్జి పెట్టి విచారిస్తున్నారు.

* * *

కలిగిరిచెరువులో నీరు చాలినంతలేదని, ఎవరు నాటు నాటకూడదని కోవూరు తాలూకాలో దండోరా వేయబడివుండగా, పెనుబల్లిలో దొడ్ల లచ్చారెడ్డిగారు 20 ఎకరాలుదాకా నాటినందు అందరు ఆశ్చర్యపోతున్నారు. "స్వతంత్రలో" విమర్శకుడు వ్రాసినట్లు రామచంద్రారెడ్డిగారికి అధికారపక్షమువారి అండబలము గలదుగాన లచ్చారెడ్డిగారు నాటిస్తేచుటుకు ఏం చెప్పండి!

శ్రీ ఆంధ్రసభ.

శ్రీ శ్రీ ముత్తిరాజు సుబ్బరాయ కవి వర్థంతి ఈ నెల 8 వ తేది శనివారమున సాయంకాలము 6-30 గంటలకు పురమందిరమున జరుపబడును. కింకేంద్ర ఘటాపంచానన కేశ్యాది బిరుదాంకితులు బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు అధ్యక్షత వహింతురు. బ్రహ్మ శ్రీ విద్వాన్ దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు ఉపన్యసింతురు. ఎల్లరు విచ్చేయ ప్రార్థకులు.

కె. నారాయణరావు నాయుడు,
కార్యదర్శి.

వకీలు గారి [illegible] [illegible] [illegible]
[illegible] వర్సి [illegible]



కేసరికుటీరం- మదాసు. ఏజంట్లు: శీతారాం జనల్ స్టోర్సు — బెజవాడ

నెల్లూరు వార్తలు.

నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటి 6 తేదిన అల్లూరులో సమావేశమై కార్మిక, కర్షకోప సంఘ ముల ఎన్నికలు యితర ముఖ్య విషయములు తీర్మానింపబడెను. తాలూకాకోక ఎలక్షన్ కమిటి నియమించబడెను.

* * *

పాటూరు [illegible] [illegible] [illegible] రెడ్డిగారి యిలాకా [illegible] 8 నెల్లూరుకువచ్చి సున్నము కొనుకొని పోవుచుండగా మహమ్మద్ హుసాలిఖాన్ [illegible] [illegible] బండ్లను ఒకగంట అడ్డగించి రు 0-3-0 [illegible] [illegible].

* * *

నెల్లూరు మండల [illegible] కాంగ్రెసు సోషలిస్టుల సభ ఇందుకూరులో [illegible] [illegible] రయ్యగారి అధ్యక్షతన 18 తేది జరుగును.

* * *

చిన్నబజారులో ఎతిరాజం రెడ్డిగారి [illegible] అంగడిలో కొప్ప రాపూరు వేరయ్య [illegible] కాయలు అని తీసుకొనదానిలో [illegible] వుండినందున సదరు వేరయ్య అక్రమంగా [illegible] గింజలు తీసుకొని పోవుచున్నాడని రు 40 [illegible] చేయబడెను. ఈ విషయమై తిరువాన [illegible] స్వ్యలచే విచారణ జరిగి పొరపాటు [illegible] గుమాస్తాదని తెలుసుకొని, వేరయ్యమీద [illegible] దని నిర్ధారణచేసి అతను చెల్లించియుండిన రు 40 వాపసు యివ్వబడెనని తెలియుచున్నది.

నెల్లూరు వర్ధమాన సమాజము వారియాజమాన్య [illegible] 6 వ తేదిన శ్రీ ఆంధ్ర వాల్మీకి వావిల్ల [illegible]లమ సుబ్బారావు పంతులుగారు, శ్రీ [illegible] [illegible] గణపతి మునీంద్రుల వారి మరణమునకై [illegible] విచారమును తెలియ పర్చుటకు సభ జరిగెను [illegible] [illegible]గారిని సుబ్బారావు టి. వి. శివరామయ్య


డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను, ఆరోగ్యము నిచ్చును.
అన్నిస్థలములందు దొరకును.
ప్రొప్రయిటరు:—
కె. టి. డాంగర్ అండ్ కో.
గిర్‌గాం-బొంబాయి

కనిగిరి జి॥ రై॥ కమిటీ మీటింగు.

పై కమిటీ మీటింగు ఈ నెల తే 10 ది కనిగిరి తాలూకా బోర్డు గూడాములో జరుగును. శ్రీయుతులు గోపాలురెడ్డి, శేషారెడ్డి, హనుమారెడ్డి మొదలగు కాంగ్రెస్ నాయకులు వత్తురు. ఆ సాయంత్రం బహిరంగసభ జరుగును. నాయకులు రెండు మూడు రోజులు కనిగిరి తాలూకాలో ప్రచారము మొనర్తురు.

[illegible]రావు [illegible] గారు కార్యనిర్వాహ[illegible] [illegible] కొండా [illegible] పంతులు, కాశే[illegible] [illegible] [illegible] [illegible] [illegible]టచే వారికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వియ

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము.

కార్యనిర్వాహకవర్గ సమావేశము.

జనరల్ స్థానములకు జమీన్దారులను నిలుప కూడదనుట.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశము గతనెల తే 31 న నిడదవోలులో శ్రీయుత గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతను జరిగి యీక్రింది తీర్మానములు గావింపబడెను.

(1) సుప్రసిద్ధ కార్మిక కర్షక సేవకులగు మాక్సిమ్‌గోర్కీ, కామాను వెంకటచలపతియ్య, మోచర్ల రామచంద్రరావుగార్ల అకాలమరణమునకు సానుభూతి తెలుపుట.

(2) బొంబాయిలో జరుగనున్న అఖిలభారత రైతు మహాసభకు (1) శ్రీయుతులు ఆ. కాశే శ్వరరావు (2) గం. హనుమారెడ్డి (3) స్వామి సారదానందగార్లను ప్రతినిధులుగ ఎన్నుకొనుట.

(3) కడప, నెల్లూరు జిల్లాలలోని రైతుల యిబ్బందులగురించి కార్యదర్శి గం॥ హనుమారెడ్డిగారు పంపిన రిపోర్టును గురించి చర్యగైకొనుటకు కార్యదర్శుల కధికారమిచ్చుట.

(4) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరీ కమిటీవారు శాసన సభల అభ్యర్థుల నియామకములో ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతువారీ రైతు కార్మిక సంస్థల ఆశయముల ననుసరించి కృషిచేయు అభ్యర్థులను ఆసంస్థల ప్రతినిధుల సూచనలనే గౌరవించుచూ చేయవలెననియు,

(5) శాసన సభ ఎన్నికలలో జనరల్ స్థానములకు జమీందారులను అభ్యర్థులుగా నిలువబెట్ట కూడదని రాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారిని కోరుట.

(6) 1-9-36 తేది "అఖిలభారత రైతుదినము" ప్రతి గ్రామమందును జరిపి యీ కార్యక్రమము జరుపవలెనని కోరుట, (1) ఊరేగింపులు పురసభలు జరుపుట (2) రైతుసంఘ పత్రికా ప్రచారము సభ్యుల చేర్చుట (3) రైతులలో కనీసపు కోర్కెల వెల్లడించుట.

(7) ప్రతిజిల్లాలో సభలుజరిపి, ప్రతిగ్రామంలో సంఘస్థాపన ఆవశ్యకతను తెలియచెప్పుట,

చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకా రైతుసంఘమును రాష్ట్రసంఘమున కనుబంధముగ చేర్చుకొనుట.

(9) కృష్ణ, గుంటూరు, గోదావరి జిల్లాలలో అతి వృష్టివలన ఊడ్చిన ఊడ్పులు చెడిపోయి నష్టము కలిగినందువలన ప్రభుత్వమువారు పన్నులను తగ్గించి, ఆర్థిక సహాయము చేయవలయుననియు,

(10) ఆయాప్రాంత పరిస్థితులను గురించి అచ్చటి రైతులు రిపోర్టులు పంపుకొనవలెననియు,

(11) రాజమండ్రి జైలులో స్టేటు ఖైదీగా వున్న హమీద్ హైదర్ ఖాన్ గారికి స్టేటు ఖైదీకి యివ్వవలసిన అలవెన్సులుకూడ యివ్వకపోగా, యీమధ్య ఇంటర్వ్యూలు, వుత్తర ప్రత్యుత్తరములుకూడా జరుగకుండా నాపివేసినందులకు ప్రభుత్వమువారి చర్యను గర్హించుట.

గుడివాడ రైతు మహాసభ.

జూలై 26 తేది శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి అధ్యక్షతక్రింద రైతుమహాసభ జరిగి యీనాడు రైతుల నాశ్యాలు కాపాడుటకు ... జరుగబడినవి.

నెల్లూరు జిల్లా

కాంగ్రెస్‌వారి ప్రచారము

(స్వకీయ విలేఖరి)

జిల్లా కార్యదర్శులు, శ్రీయుత, 1 గండవరపు హనుమారెడ్డి, 2 బెజవాడ గోపాలరెడ్డి, 3 బొమ్మిరెడ్డి శేషురెడ్డి (హరిజన) నాం. హనుమంతరావు (కార్యదర్శులు) వేమూరు లక్ష్మయ్య జిల్లా. సికిల్ బోర్డు సభ్యులు, నెల్లూరు శేషయ్యగార్లు, కోవూరు తాలూకాలో, పార్లపల్లె, విడవలూరు, వూటుకూరు, అలగానిపాడు, ముంగమూరు, యినమడుగు, కోవూరు మొదలగు పల్లెలందు 3-4 తేదులందు కాంగ్రెస్ ప్రచారము గావించిరి. అచ్చటచ్చట బహిరంగ సభలు జరిపి కాంగ్రెస్ సభ్యులను విరివిగా చేర్చవలెననియు, ముఖ్యముగా, కూలీలు, రైతులయొక్క కష్టముల నివారించుటకు, లక్నో కాంగ్రెస్‌వారి తీర్మానానుసారముగా జిల్లా సంఘములు ప్రత్యేక శ్రద్ధను బూనుకొనుచున్నదనియు, రానున్న ఎన్నికలలో కాంగ్రెసువారు పాల్గొని, జిల్లా బోర్డులు, మున్సిపాల్టీలు మొదలగు స్థానిక సంస్థలు, శాసన సభలున్నూ గు వాటిని, మన కాంగ్రెస్‌వారే ఆక్రమించవలెననియు, ప్రతి వోటరును తమ ధర్మమును గుర్తెరిగి కాంగ్రెస్‌వారికే ఓటీయవలెననియు, కాంగ్రెస్‌ను బలపరచుటకు ప్రతి యుక్తవయస్కుల స్త్రీ పురుషులు కాంగ్రెస్‌కు 0-4-0 చందా చెల్లించవలెననియు, మొదలగు కాంగ్రెస్ విషయములను ప్రజలకు బోధించిరి. శ్రీ కావ సుబ్బరామిరెడ్డి (పార్లపల్లె) రామచంద్రారెడ్డి (విడవలూరు) పట్టాభిరామిరెడ్డి, లక్ష్మీకాంతయ్య, వూటుకూరు, పి. పోలారెడ్డి (అలగానిపాడు) నాగారెడ్డి బలరామిరెడ్డి (యినమడుగు) సుందరరామి రెడ్డి, నారపరెడ్డి (కవి, కోవూరు) మొదలగు యువకులు కాంగ్రెస్ సభ్యులను, చేర్పించుటకు ఆ చేర్చ రసీదు పుస్తకములను పుచ్చుకొని కొన్ని ప్రదేశములందు బహిరంగ సభలందే సభ్యులుగా చేరుచూ జిల్లా నాయకులను, అచ్చటచ్చటి ప్రముఖులు, ప్రజలు మిగుల గౌరవించుచు, కాంగ్రెసు పట్ల మిగుల వుత్సాహము చూపుచున్నారు.

ఆంధ్ర వాల్మీకి అస్తమయము

వావిలికొలను సుబ్బారావు పంతులవారు తన 73 వ యేట స్వగృహమున తే 1-8-36 దిన పరమపదించిరి. వీరి జననము 23-1-1863. వీరు ప్రసిడెన్సీ కాలేజీలో పండితులుగా నుండిరి. సుప్రసిద్ధ కవులు, తెలుగులో ఆంధ్ర వాల్మీకి రామాయణం, కుమార సంభవం, సుభద్రా పరిణయనాటకం మొదలగు అనేక గ్రంథముల రచించిరి. వీరు నెల్లూరులో కొంతకాలముండిరి. వీరి బంధువర్గమంతయు నెల్లూరులో నున్నది. కేవల యోగిగా చాలకాలమునుండి ఒంటిమిట్టలో నివసించుచుండిరి.

కృష్ణ జిల్లాబోర్డు ఓటర్లు జాబితాలు.

లోకల్ బోర్డు, పంచాయతీల ఓటర్ల జాబితాలు ప్రకటింపబడినవి. అక్షేపణలు ఈనెల 28 తేది లోపల తెలుపుకోవలెను. ఎన్నికోర్కెగ నిష్టం ...

బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులకు
పండిత డి. గోపాలాచార్యులవారి
బాలభాస్కర
ఆయుర్వేదాశ్రమము, మదరాసు.

National Indian Life Insurance. Co. Ltd.

Managing Agents:- MARTIN & CO., 12, Mission Row, CALCUTTA.

RESULT OF 1934 VALUATION.

Reversionery Bonus of Rs. 62—8 per Rs. 1,000 for the Quinqennium 1930 – 34.

On all with Profit Policies in full force on 31st December, 1934,

INTERIM BONUSES ALSO DECLARED.

In thirty years of efficient and honest service of the Company has attained an outstanding position amongst Insurance Companies in India.

Total Assurances in force about Rs. 2,00,00,000

Annual Premium Income over Rs. 10,00,000

YOUR future is SAFE with the

National Indian Life Insurance Co., Ltd.,

For particulars apply:—

T. V. RAGHAVIAH,
Secretary.
(Madras Branch Including Native States,
334, Thambuchetty St., MADRAS

సుప్రసిద్ధమైన శ్రీ కోటగిరి అప్పయ్యగారి రణవైద్యము.

శస్త్రము లేకయే దీర్ఘకాలమునుండి యున్న ఎటువంటి రణములైనను వనమూలికల సాధనముచే శీఘ్రకాలమున మాన్పబడును.

రాచపుండ్లు, నారిపుండ్లు, నోటిలో పుట్టు పుండ్లు, అంగుడియందు పుట్టు రణములు, ముక్కులోపుట్టు పుండ్లు కడుపులోపుట్టు రణములు, యింకా ఇతర విధములయ్యు అనేక జాతి రణములు, మైల్య సంబంధమయ్యు చర్మవ్యాధులు (Eczema నొప్పులు, చిన్నపిల్లలకు ఆసాసజబ్బులు మలమూత్ర స్థానముల యందుకలుగు మూలవ్యాధి మొదలగు వ్యాధులు శస్త్రము (ఆపరేషను) అవసరములేకయే అనేక రకముల నిరపాయములైన పలస్త్రీలు వన మూలికల సాధనములచే కుదుర్చబడును. సుఖ సంబంధమైన వ్యాధులుకూడా కుదుర్చబడును.

బీదలకు ఉచితముగా సాధనము చేయబడును.

వివరములకు ఈ దిగువ అడ్రసుకు వ్రాయవలెను.

కోటగిరి సీతారామస్వామి.

బొబ్బిలి, (విశాఖపట్టణం జిల్లా)

హరిలాలు గాంధి విడుదల.

హరిలాలు గాంధి యని పిలువబడు ... తే 1 ది ... విడుదలచేసి, సరి ... హద్దు రాష్ట్రములకు, పంజాబురాష్ట్రమునకు ప్రవేశింపకూడదని నిషేధపు ఉత్తర్వును చేసిన ... బాద్షాఖాను ...

గంపలగూడెం వారి దౌర్జన్యము.

ప్రజలు కాపురాలు లేచిపోవు ఆలోచన.

4-8-36 వుదయం గంపలగూడెం గ్రామ రైతులందరిని గంపలగూడెం తూర్పు శంటు జమీందారుగారు పిలిపించినారు గ్రామములోని వారు కొల్లా లివ్వయ్య, శాస్త్రి సత్యనారాయణ కొత్తగుండ్ల పుల్లయ్య, కలారు రంగారాయుడు, కలారు గోవిందరాజులు, యింకా సుమారు 40 మంది వెళ్లి రొయిగుకొరకు వుమ్మలను పిలిపించినారని అడుగగా కోటగిరి గోపాలరావు గారు, దుస్తేటువారి దగ్గిన్నె కొయ్యపొలము ఆనే పది యకరంల వరిపొలము గెట్లమీదగడ్డి, ఈదులగడ్డ ఆనే రీటిపొలము, చెరువుకట్టమీద వుండే గడ్డి, వేలంపాట పాడుట కొరకు పిలిపించినామని చెప్పినారు. అంతట రైతులందరు మూడు స్థలములలోని గడ్డిని కలిపి పాటకు పెట్ట వలసినదని కోరగా, చెరువుకట్టమీద గడ్డికి శర్వే దబ్బు లివిన్యూ చిఠాన జమ కట్టవలయును, మిగిలిన రెండుభాగముల రాబడి కమతాల చిఠాను జమ కట్టవలయును, గాన మూడిటిని ప్రత్యేక ప్రత్యేకంగా పాట పెట్టెదనని చెప్పి ముందు చెరువుకట్టను పాటకు పెట్టగా రు 22-0-0 లకు కొత్తగుండ్ల పుల్లయ్యగారి పాటమీద కొట్టివేయబడి, జమీందారుగారి మంజూరు ఆయ్యేటప్పటికి 12 గంటలయినది. మిగిలినవి కూడా పాటపెట్ట వలసినదని రైతులు కోరగా, గోపాలరావుగారు జమీందారుగారితో, పాటకు పెట్టుదుమ్మా మని చెప్పగా మిగిలిన రెండుభాగములు గడ్డిపట్టలేదు కనుక యిప్పుడు పాటపెట్టవద్దని చెప్పినారట. యీసంగతి రైతులతో చెప్పగా మిగిలిన భాగములే గడ్డిబాగా పట్టునవియు, ఆరెండుభాగములు పాటకు పెట్టుతామని చెప్పుటచేతనే యీభాగం పాడినారనియూ చెప్పకొన్నప్పటికి ఆరెండు భాగములను పాటకు పెట్టపోవుటచే రైతులు యిండ్లకు తిరిగి వచ్చునప్పుడు ఆరెండుభాగములు వేలం వేయనందున పాటపాడిన భాగంకూడా వదలుకొనుట మంచిదని అనుకొనగా యీసంగతి జమీందారుగారికి తెలిసి మధ్యాహ్నం సుమారు గం 3 లకు చెరువుకట్టమీద గడ్డిని వేలంపాట పాడి తీసుకొనిన కొత్తగుండ్ల పుల్లయ్యగారిని పిలిపించి సర్వేదుర్వాదలజరిపి సొమ్ము రు 22-0-0 యిచ్చి వెళ్లవలసినది అని నిర్బంధపెట్టగా ఆసొమ్ము యిచ్చుటకు నిరాకరించగా, వేలంపాట వప్పుదల కాగితం వ్రాయుటకు చేయమని జమీందారుగారు వుత్తర్వు యిచ్చినారట.

పోలీసు స్టేషను ఒకదాన్ని పెట్టి బలిపీఠమును కాపాడకపోతే ముందుగతి యెట్లాగో ఆత్మగౌరవంగలవారు గ్రామం వదలడమే మంచిదని ఆలోచిస్తున్నారు.

—పౌరుడు.

గ్రామవైద్యులను నియమించుటలో జిల్లా బోర్డువారు తాలూకాబోర్డులు, జిల్లాబోర్డు స్థాయి సంఘం యిచ్చిన వారికే వుద్యోగమివ్వవలెనని వుత్తర్వులు గావించిరి.

* * *

... 3000 గ్రామములు

గుంటూరు జిల్లా రీసెటిల్‌మెంటు

ప్రభుత్వమువారి వుత్తర్వులు.

శిస్తు హెచ్చింపబడునట.

గుంటూరు జిల్లా రీసెటిల్‌మెంటు విషయమై స్పెషల్ సెటిల్‌మెంటు ఆఫీసరుగారు నివేదిక తయారుచేసియుండిరి. అందుపై శాసనసభయందు గావించబడిన తీర్మానమును, 221 ఆక్షేపణీయములు విజ్ఞాపనములను ప్రభుత్వమువారు విచారించిరి. ఈ విజ్ఞాపనములందు తెలుపబడిన విషయములను ప్రభుత్వమువారు త్రోసివేసిరి. గత రీసెటిల్‌మెంటు జరిగినది మొదలు రైతుల భాగ్యము హెచ్చినదియు, శిస్తులు కష్టములేక చెల్లించుచున్నారనియు, రీసెటిల్‌మెంటు కాలములో జిల్లా యందలి ఆర్థికస్థితి గమనింపతగినంతగా బాగుపడినదనియు, ముఖ్యమైన పంటల ధరలు 1848 ఫసలీకి లోగడ 20 సంవత్సరములలో చాల పెరిగినవనియు ప్రభుత్వవారి అభిప్రాయము.

శిస్తు హెచ్చింపు.

గుంటూరు, బాపట్ల, తెనాలి తాలూకాలయందలి డెల్టాఏగు భూముల మాగాణి తీరువలను 100-కి 18¾ వంతునను,

నరసారావుపేట, పలనాడు, సత్తెనపల్లి, వినుకొండ, ఒంగోలు తాలూకాలయందు మాగాణీ శిస్తును 100-కి 12½ వంతునను,

తెనాలి, గుంటూరు, బాపట్ల తాలూకా ఎగువ ప్రదేశములలోను, డెల్టా మెట్టభూముల లోను లంక, పడుగాయి భూములలోను మెట్ట తీరువలను 100 కి 18¾ వంతునను యితర తాలూకాలలో 11¼ వంతునను.

శిస్తులు హెచ్చించవలయునని స్పెషలు ఆఫీసరు కోరెను. ఈ సూచనలను ప్రభుత్వమువారంగీకరించిరి. కాని యీ శిస్తులు వెంటనే అమలులోనికిరావు.

పునర్విభజనము.

బాపట్ల, గుంటూరు, తెనాలి, తాలూకా ఎగువ గ్రామములను, నరసరావుపేట పల్నాడు, సత్తెనపల్లి తాలూకాలలో స్థిరముగ బాగుపరుపబడిన భూములను పునర్విభజనము, వర్గీకరణము చేయవలెనని తీర్మానించబడెను. శిస్తుమాత్రము యిప్పుడున్న శిస్తు ప్రకారమే వసూలు చేయబడును.

కిస్తీబంది మార్పు.

వినుకొండ తాలూకాలో జనవరిలో 4 అణాలు ఫిబ్రవరిలో 6 అణాలు, మార్చిలో 6 అణాలు వుండిన ప్రస్తుతపు కిస్తీబందిని ఫిబ్రవరిలో 6 అణాలు, మార్చిలో 6 అణాలు, ఏప్రిలులో 4 అణాలుగా మార్చవలెనని తీర్మానింపబడెను.

బొబ్బిలిలో చిత్రమైన ఘోరం

బొబ్బిలి గ్రామంలో "ఆంధ్ర పాహారాయండి" గారి జ్ఞాపకార్థం ఒకహోటలు చందాలు తీసుకొని పాయలుకట్టించారు. ఆలా చందాలతో కట్టించినట్టు రాతిపై చెక్కబడికూడా యున్నది. కాని యీహోటలులో పాయలు కొన్నరిని ప్రవేశింపనివ్వరు ప్రధానముగ్రామ పుంగవుల కేవలనారు తాము కట్టించిన దానిమైపాడ తను కక్షకారము లేదా? కొరా! బొబ్బిలి...

యం. యస్. బీడీ, కాళహస్తి.

అదృష్ట ప్రయోజనలు.

మా బీడీలు ఒక మాటు కాల్చి పరీక్షింపుడు



0—4—0 మొదలు 5—0—0 వరకు ప్రయోజనాలు పెట్టియున్నాము. మీయదృష్టము. దీనిలో నున్నది.

స్వర్ణ, రజిత, ఆభరణములకు, సుందరమైన వెండి సామానులకు

—:నమ్మకమైన వర్తకులు:—

శేటు వర్ధాజి తారాచెందు కంపెని,

చిన్నబజారు, నెల్లూరు.




మా వద్ద తయారగు నూతన పేటర్న

సావిత్రి! దమయంతి!! లీలావతి!!! మైనులనేకొని ఆనందింపుడు.

బంగారు, వెండి, నగలు, కట్టడపు ఆభరణములు, నకాలములో,

సరసమైన మజూరీలతో గ్యారంటీగా తయారు చేయించి ఇవ్వబడును.

ట్రేడుమార్కు



రిజిస్టరు

యీ స్టీముబుమార్కు, అసలు రంగూన్ కెమికల్ డైమ ... లకు విక్రయించబడును.